ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 13, డిసెంబర్ 2022 | 16 పేజీలు






## పవన్ వారాహికి లైన్ క్లియర్

వాహన వివాదంపై స్పందించిన రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ

వారాహి వాహనంపై అభ్యంతరం లేదని స్పష్టం చేసిన మంత్రి

# చెరువు ఫర్ సేల్

- చెరువును చెరపట్టిన రియల్టర్‌లు
- 99 ఎకరాల్లో 25 ఎకరాలు మాయం
- ఏదులాపురం చెరువులో వెలసిన వెంచర్లు
- అక్రమానికి కొమ్ముగాసిన ఐబీ అధికారులు



# అమ్మకానికి ఆయకట్టు

పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలాడిందట.. అలా ఉంది ఖమ్మం రూరల్ మండలంలో అధికారుల పరిస్థితి. ప్రభుత్వ భూముల మాట ఎలా ఉన్నా చివరకు చెరువులను సైతం అమ్మకానికి పెడుతుండడం సంబంధిత శాఖ నిర్లక్ష్య ధోరణికి నిలువెత్తు నిదర్శనమవుతోంది. ఖమ్మం-మహబూబాబాద్ రహదారి పక్కన ఉన్న ఏదులాపురం చెరువులో 25 ఎకరాల భూమి కబ్జాకు గురికావడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. 99 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువు ఆయకట్టులో యథేచ్ఛగా వెంచర్లు వెలుస్తుండటం యావత్ అధికార యంత్రాంగానికి మాయని మచ్చగా మారింది.

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

ఖమ్మం రూరల్ మండల పరిధిలో గల ఏదులాపురంలో సర్వేనెంబర్ 57లో గల పురాతన చెరువు రియల్టర్ల పాలైంది. చెరువు ఆయకట్టును అమాంతం ఆక్రమించిందే గాక వెంచర్ల రూపంలో అమ్మకానికి పెట్టడం రూరల్‌లోని కొందరు రియల్‌వ్యాపారుల దుస్సాహసానికి నిదర్శనమవుతోంది. 99 ఎకరాల చెరువు విస్తీర్ణం ఉండగా 25 ఎకరాలు చెరువు శిఖం భూమి ఇప్పటికే ఆక్రమణకు గురైంది. గత పది ఏండ్లుగా విడతల వారీగా చెరువును ఆక్రమించుకుంటూ వెంచర్లగా మారుస్తున్నారు. ఈ ప్రాంతంలో ఒక ఎకరం భూమి 2 నుండి 3 కోట్ల రూపాయలు విలువ చేస్తోంది. అంటే సుమారుగా 50 రూ.వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆస్తికి గండి కొడుతున్నారు.

2 లో..



## ఇల్లెందు రైల్వే స్థలాలపై సర్వే..!



2 లో..

- రైల్వే స్థలాల గుర్తింపునకు కసరత్తు
- ఇప్పటికే ఆక్రమిత స్థలాల్లో సైతం సర్వేలు
- మూడు రోజుల పాటు సర్వే చేసిన రైల్వే సిబ్బంది..!
- రైలు కూత పెట్టేనా..పూర్వ వైభవం వచ్చేనా
- ఆక్రమణదారుల గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

బొగ్గుకు పుట్టినిల్లు ఇల్లెందుకు సుదీర్ఘ ఘన చరిత్ర ఉన్న విషయం విధితమే..అదే విధంగా ఇల్లెందు రైల్వేస్టేషన్‌కు కూడా అంతే చరిత్ర ఉందనేది తెలిసిన విషయమే.. దశాబ్దాల కాలం పాటు ఇల్లెందు ప్రాంత వాసులను తరలించేందుకు ఉదయాన్నే ప్యాసింజర్ రైలు ఉండేది.. కానీ రెండు దశాబ్దాల క్రితం ఆ ప్యాసింజర్ రైలు రద్దు చేయడంతో రైల్వే స్టేషన్ ప్రయాణికుల సందడి లేక శిథిలావస్థకు చేరుకుంది. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు రైల్వే స్టేషన్, ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ హామీలతో కాలం వెళ్లదీస్తూనే ఉన్నారు. ఇటీవల ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయకులు

## మావోయిస్టు పార్టీపై పోలీసులు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి : ఆజాద్

# ఘోర ప్రమాదం

పుట్టినరోజు వేడుకకు వెళ్ళి వస్తూ రోడ్డు ప్రమాదం

భార్యభర్తలు మృతి

అనాథలైన ఇద్దరు పిల్లలు

మరో నలుగురు పరిస్థితి విషమం

శోకసముద్రంలో జల్లెపల్లి గ్రామం





2లో...

తిరుమలాయపాలెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మేనల్లుడు పుట్టినరోజుకి వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతిచెందిన విచారకరమైన సంఘటన మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.

- అనుమతుల పేరుతో యథేచ్ఛగా తవ్వకాలు
- రాత్రి వేళలో పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టి అమ్మకాలు
- అక్రమ మట్టితోలకాలకు అడ్డుకట్ట పడేనా.?

## నర్సమ్మ గుట్ట.. కరిగిపోతుందిట్ట

పాల్వంచ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:

'కూర్చొని తింటే కొండైనా కరుగుతుంది'.. అని మన పూర్వీకులు సామెతలా చెప్తుంటారు... అంటే ఏ పని చేయకుండానే కూర్చొని తింటే ఉన్న ఆస్తి కూడా హారతి కర్పూరంలా కరిగిపోతుందని చెప్పడానికి ఈ సామెతను వాడుతుంటారు... ఇదంతా అందరికీ తెలుసు కానీ... మట్టిని తవ్వి అమ్ముకున్నా గుట్ట కరిగిపోతుందన్న వాస్తవాన్ని నిజం చేస్తున్నారు అక్రమార్కులు. పాల్వంచ మండలంలోని



2లో...

# అమ్మకానికి ఆయకట్టు

(మొదటి పేజీ తరువాయి..)

ముడుపులకు అలవాటు పడిన సంబంధిత అధికారులు రియల్టర్‌లకు అన్ని విధాల సహకరిస్తూ వారి వ్యాపారానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. చెరువు కబ్జాతో స్థానికంగా ఉండే రైతుల పంట పొలాలకు నీరు అందని పరిస్థితి దాపరించింది. ఖమ్మం-మహబూబాబాద్ హైవే రోడ్డు పక్కన ఉండటంతో ఈ చెరువును రియల్టర్లు తమ వ్యాపారానికి అనుకూలంగా ఉంటుందనుకున్నారేమో అధికారులకు అందినకాడికి ముడుపులు అందజేస్తూ వారి వ్యాపారాన్ని మూడుపూలు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. ఏడాదికి ఇంత చొప్పున ఆక్రమించుకుంటూ పది ఏండ్లుగా 25 ఎకరాల మేర చెరువును భూమిని కబ్జా చేసి అక్రమంగా వెంచర్లు వేశారంటే అధికారుల భాగస్వామ్యం భాగానే ఉందని చెప్పవచ్చు. తొలుత నిరుపేదలతో మొదలైన ఈ ఆక్రమణ నేడు బడా రియల్టర్ల వరకూ సాగడంతో రానున్న కొద్ది కాలంలోనే పురాతన ఈ చెరువు పూర్తిగా రూపురేఖలు కోల్పోయే ప్రమాదం నెలకొంది. చెరువును చెరపట్టిన రియల్టర్లలో బడా బాబులు ఉండటంతో చర్యలు తీసుకోవడంలో అధికారుల అడుగులు పడటం లేదు. మరోవైపు కళ్ళ ముందే జరుగుతున్న ఈ అక్రమం సంబంధిత అధికారుల కళ్ళకు కనిపించకపోవడం వెనుక భారీ స్థాయిలో కుదిరిన చీకటి ఒప్పందాలే ప్రధాన కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఆక్రమణలను తొలగించని పక్షంలో రానున్న కొద్ది రోజుల్లోనే ఏదులాపురం చెరువు పూర్తిగా కబ్జా కోరుల పాలయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.







# ఇల్లెందు రైల్వే స్థలాలపై సర్వే..!

(మొదటి పేజీ తరువాయి..)

సైతం ఇల్లెందుకు ప్యాసింజర్ రైలు పునరద్దరణ అయిపోయిందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు. ఇదిలా ఉంటే ఇప్పటికే ఇల్లెందు రైల్వే స్థలాలు పూర్తిగా ఆక్రమణకు గురైన విషయం విధితమే..అంతే కాదు ఆస్థలాల్లో బహుల అంతస్తులతో పాటు, ఇండ్లు, వ్యాపార సముదాయాలను సైతం ఏర్పాటు చేసుకున్నారు. ఐత వీటికి సంబందించి ఇటీవల 76 జీవోను తీసుకొచ్చిన నేపథ్యంలో అవి ఆ జీవోకిందకు రావని అవి రైల్వే స్థలాలని రెవెన్యూ వారు సైతం చేతులెత్తేశారు. ఈ నేపథ్యంలో గత వారం కింద ఇల్లెందు రైల్వే స్థలాలకు సంబందించి ఆ శాఖ సర్వే నిర్వహించిన విషయంతో అక్రమణ దారుల్లో ఒకింత ఆందోళణ మొదలైందనే చెప్పొచ్చు. రైల్వే స్థలాల గుర్తింపునకు సుమారు మూడు రోజులపాటు రైల్వే శాఖ ఇల్లెందు రైల్వే ప్రాంతంలో సర్వే నిర్వహించినట్లు ఆ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు.

**-పూర్వ వైభవంకై సర్వేలా..?**

ఇల్లెందు రైల్వే స్టేషన్‌ను పునరుద్దరించి ప్యాసింజర్ రైలును తిరిగి నడిపేందుకు రైల్వే శాఖ కసరత్తులు చేస్తుందా అనే ప్రశ్నలకు ఇల్లెందు ప్రాంతంలో రైల్వే స్థలాలకు సంబందించి చేస్తున్న సర్వేలు ప్రజల్లో ఆసక్తిని రేపుతున్నాయి. గతంలో రైల్వే స్థలాల్లో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు, వ్యాపార సముదాయాలను నిర్మిస్తున్న సమయంలో రైల్వే శాఖ అధికారులు స్వయంగా వచ్చి అడ్డుకున్న సందర్భాలు లేకపోలేవు. కానీ ఇటీవల ఇల్లెందుకు ప్యాసింజర్ రైలు పునరుద్దరణ పై వస్తున్న శుభ సంకేతాలకు రైల్వే శాఖ నిర్వహిస్తున్న సర్వేలతో ప్రజల్లో హర్షాతిరేకలు వెల్లువెత్తుతున్నాయనే చెప్పొచ్చు.

**-ఆక్రమిత దారుల్లో ఆందోళన..**

రైల్వే స్థలాలను ఆక్రమించి అందులో బహుల అంతస్తులను, వ్యాపార కేంద్రాలను, గృహ నిర్మాణాలను సైతం చేపట్టిన తరుణంలో ఆక్రమిత దారుల్లో ఇటీవల నిర్వహించిన సర్వేతో ఒకింత ఆందోళన మొదలైందనే చెప్పొచ్చు. ఇప్పటికే చిన్నపాటి గృహాలను నిర్మించుకుని జీవిస్తున్న బడుగులు ఇప్పటికే తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. సర్వే పూర్తి చేసిన అధికారులు సర్వే వివరాలనుఆ శాఖ ఉన్నతాధికారుల చేతికి వెళ్లగానే రైల్వే స్థలాల హద్దులను సైతం ఏర్పాటు చేస్తే పరిస్థితి ఏంటనేది ఆ ప్రాంత ప్రజలు సందిగ్దంలో పడ్డారనే చెప్పొచ్చు.

# నర్సమ్మ గుట్ట... కరిగిపోతుందిట్ట

(మొదటి పేజీ తరువాయి..)

పాండురంగాపురం గ్రామ పంచాయతీలో ఉన్న నర్సమ్మ గుట్ట రోజురోజుకు కరిగిపోతోంది. ఈ రోజు చూసిన గుట్ట మరలా రెండు రోజుల తరువాత వచ్చి చూస్తే దాని ఆనవాలు పూర్తిగా మారిపోతోంది. అయితే కొంతమంది అనుమతులు తీసుకున్నామని చెప్పుకొని పదుల సంఖ్యలో రాత్రి సమయాల్లో యధేచ్ఛగా మట్టి తవ్వకాలు చేసి వేల రూపాయల్లో అమ్ముకుంటున్నారని పలువురు చెప్పున్నారు. అయితే గుట్ట మొత్తం కరిగిపోతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, అసలు గుట్టను ఏ విధంగా తవ్వుకోవాలి, ఏ భాగంలో తవ్వకాలు చేయాలి, ఎంత పరిమాణంలో తవ్వుకోవాలనే నిబంధనలు ఉన్నా వాటిని బేఖాతరు చేస్తూ యధేచ్ఛగా గుట్టను తవ్వకొని తమ జేబులు నింపుకుంటున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**- అనుమతుల పేరుతో యధేచ్ఛగా తవ్వకాలు..**

ఎక్కడైనా సమాంతరంగా ఉండే భూమిని తవ్వుకుంటే ఎవరికి తెలియదు కానీ ఏకంగా గుట్టను తవ్వితే అందరికీ తెలిసిపోతుంది. అయినా అక్రమార్కులు గుట్టను యధేచ్ఛగా తవ్వుకొని మట్టిని అమ్ముకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అసలు గుట్టను తవ్వడానికి ఎందుకు అనుమతులు ఇచ్చి ఉంటారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ గుట్టకు పట్టా ఉందని, అధికారులకే తమకు తవ్వుకోవాలని అనుమతులు ఇచ్చారంటూ చెప్పున్నారు. అసలు గుట్టను తవ్వించి అధికారులుఏం చేస్తున్నారు, గుట్టను తవ్విస్తున్నారంటే ఆ గుట్టకింద ఉన్న భూమిని ఆక్రమించుకోవడానికే అయి ఉంటుందని, ఇదంతా అధికారులు, అక్రమార్కులు కలిసి ఆడుతున్న నాటకమా అంటూ పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- రాత్రి వేళలో పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టి అమ్మకాలు**

పట్టా ఉన్న గుట్ట మట్టిని తొలుకోవడానికి అధికారిక అనుమతులు ఉన్నా కానీ అక్రమార్కులు రాత్రి వేళలో ఎందుకు తవ్వకాలు చేస్తున్నారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. అందులోనూ అనుమతులు ఉన్నప్పుడు కేవలం ఉదయం సమయంలో మాత్రమే తవ్వకాలు జరపాల్సి ఉంటుంది. అయినా కానీ రాత్రి సమయంలో ఎందుకు తవ్వకాలు చేస్తున్నారని, అంటే అనుమతులు, నిబంధనలు అతిక్రమించి పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టిని అమ్ముకుంటున్నారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాత్రి సమయంలో తోలకాలు ఏంటని ప్రజలకు వచ్చిన సందేహాలు అధికారులకు ఎందుకు రావడం లేదని, అధికారులకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులకు అన్ని తెలిసినా కానీ వారు అక్రమ మట్టి తవ్వకాలను ఎందుకు కట్టడి చేయడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే ఇదంతా ఓ కేటీపీఎస్ ఉద్యోగి ఆధ్వర్యంలోనే నడుస్తుందని, కేటీపీఎస్‌లో ఉద్యోగం చేస్తూనే ఈ అక్రమ మట్టి తవ్వకాలను చేస్తున్నారంటూ ప్రజలు బాహాటంగా చెప్పున్నారు.

**- విచారణకు ఆర్ఐని పంపించా: పాల్వంచ తహసీల్దార్**

నర్సమ్మ గుట్ట ప్రదేశం పట్టా ల్యాండ్. అయితే ఈ విషయంపై మా ఆర్ఐని విచారణకు పంపించాను. గతంలోనే అనుమతులు ఇచ్చారని చెప్పారు. ఎందుకైనా మంచిదని మరలా విచారణకు పంపించాను. రాత్రి సమయాల్లో మట్టి తవ్వకాలు జరిపే సమయంలో మాకు సమాచారం ఇస్తే వెంటనే ఆర్ఐని పంపించి టిప్పర్లను అడ్డుకుంటాం.

# మావోయిస్టు పార్టీపై పోలీసులు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి : ఆజాద్

(మొదటి పేజీ తరువాయి..)

చర్ల, ప్రభాతవార్త :

మావోయిస్టు పార్టీపై పోలీసులు చేసే బూటకపు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం, అల్లూరిసీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ సోమవారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. ప్రజలారా మావోయిస్టు పార్టీపై ప్రభుత్వాలు చేయిస్తున్న బూటకపు ప్రచారాన్ని నమ్మకండి .. మేధావులు, ఉపాధ్యాయులు, పాత్రికేయులు, కార్మికులు, కూలీలు, కర్షకులు, యువత అందరూ మావోయిస్టు పార్టీపై మొగ్గు చూపుతున్నారని, దీనిని జీర్ణించుకోలేని ప్రభుత్వం వారి అనువరదగానం అయిన పోలీసు యంత్రాంగం చేయిస్తున్నది తప్పుడు ప్రచారం అని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేస్తున్నది దోచుకోవడం కాదా ..? అని ప్రశ్నించారు. సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం లేదా అని ప్రశ్నించారు. నల్లమల్లలో యూరేనియంను, విశాఖలో బాక్సైట్‌ని విదేశాలకు అమ్ముకుంటున్నది మీరు కాదా ..? ఆదివాసీల కోసం ప్రభుత్వాలు చేసే అభివృద్ధి ఏంటి ..? దేశంలో ఎన్ని ఆదివాసీ ప్రాంతాలను అభివృద్ధి చేశారో చెప్పాలని, వారితో ఓట్లు వేయించుకుని అవసరానికి వాడుకుని పక్కన పెడుతుంది మీరు కాదా ..? అభివృద్ధిని ఎక్కడ కూడా మావోయిస్టు పార్టీ అడ్డుకోలేదని, అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేసే దోపిడీని మాత్రమే అడ్డుకుంటుందని ఆయన అన్నారు. పోలీసులు ఆయుధాలు లేకుండా ఒక్కరోజైనా పనిచేశారా ..? అన్నారు. పిఎల్‌జీఏ ప్రజలను కాపాడుకోవడానికి ఏర్పాటు చేసినటువంటి ఆర్మీ అని, అది ఆదివాసీల ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం ఉన్నది అని అన్నారు. గడిచిన 22 సంవత్సరాలుగా పిఎల్‌జీఏలో వేల మంది కార్యకులు అమరులయ్యారని అనేక సంవత్సరాలుగా అసువులు బాసినటువంటి అమరవీరులను స్మరించుకుంటూ సంస్మరణ వారోత్సవాలు జరుపమని పిలుపునివ్వడం తప్పేలా అవుతుందో పోలీసులు చెప్పాలన్నారు. మావోయిస్టు పార్టీపై శతృవు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ ఎదుగుదల చూసి ప్రభుత్వాలు ఓర్వలేక చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. దోపిడీ, అణచివేతను ఎదుర్కొంటూ ప్రభుత్వాలను ప్రశ్నించాలని పిఎల్‌జీఏ వారోత్సవాలను జయప్రదం చేస్తూ ముందుకు సాగాలని ఆజాద్ పేరిట సోమవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

# ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపిన వివరాలు ప్రకారం దువ్వ రమేష్ చెల్లెలు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని వెంకటాపురం గ్రామంలోని తన చెల్లెలు కొడుకు పుట్టినరోజు వేడుకలకు వెళ్ళిన అన్న రమేష్ కుటుంబ సభ్యులతో వెళ్లి తిరిగి ఆటోలో వస్తుండగా అయ్యప్ప స్వాములతో శబరిమల వెలుతున్న బస్సు అనంతగిరి సమీపంలో అనురాగ ఇంజనీరింగ్ వచ్చిన బస్సు ఆటోని ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 13మంది ఒక కుటుంబంకు చెందిన వ్యక్తులు తీవ్ర గాయాలు కాగా దానిలో దువ్వ రమేష్, దువ్వ రేణుక భార్య,భర్తలు అక్కడికక్కడే మృతి చెందగా బస్సులో ప్రయాణిస్తున్న స్వాములు స్థానిక ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ క్షతగాత్రులను తన వాహనంలో ఎక్కించుకొని కొంత మందిని చికిత్స నిమిత్తం సూర్యపేట ఆస్పత్రి తరలించగా స్థానిక గల్లేపల్లి సర్పంచ్ భాషబోయిన వీరన్నకు సమాచారం ఇవ్వగా హటాహుటిన అప్పటికప్పుడు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కొందరినీ ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి తన సొంత ఖర్చులతో కొంతమంది పరిస్థితి విషమంగా ఉండటంతో దువ్వ భద్రమ్మ, తురక వెంకన్న, దువ్వ రేణుక మరో బాలుడిని మెరుగైన వైద్యం కోసం హైదారబాద్ తరలించారు. వారిలో తురక వెంకన్న, తురక భద్రయ్యల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. తురక రేణుక, దుర్గ, దినేష్, తురక సుధాలు సూర్యపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం సమాచారం తెలుసుకున్న టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, మట్ట కృష్ణారావు, పొట్ల జగదీష్, పొట్ల గాదేరా బాబు, తమర వెంకటరెడ్డి తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగ్రాతుల్ని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని స్థానిక ఎమ్మెల్యేని ప్రజాప్రతినిధిని కోరారు. దువ్వ రమేష్, రేణుక మొదటి నుండే నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంతో కష్టనష్టాలను ఎదుర్కొని ఇబ్బంది పడి ఎదుగుతున్న క్రమంలో వాళ్ళు మృత్యువాత పడటం కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తుల్ని ఎంతో మనోవేదనకు గురిచేసింది. మృతి చెందిన రమేష్, రేణుక ఇద్దరు చిన్న కుమారులు కార్తికేయ, హాసిని అనాథలు కావడంతో గ్రామ ప్రజలంతా బరువైన హృదయాలతో వారి అంతిమయాత్ర నిర్వహించారు.

# హత్య కేసులో నిందితుని అరెస్ట్: డిఎస్పి

టేకులపల్లి, ప్రభాతవార్త :

మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ధారావత్ బాలాజి కుమారుడు అశోక్‌కుమార్ హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. హత్యకు పాల్పడిన వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. సీఐ కార్యాలయంలో డీఎస్‌పి రమణమూర్తి విలేకరులతో మాట్లాడుతూ శాంతినగర్‌కు చెందిన అశోక్‌కుమార్ హత్య చేసిన ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డుకు చెందిన గుగులోత్ గోవింద్ కుమారుడు గుగులోత్ ప్రేమ్‌కుమార్ (కిట్టు)ను సోమవారం సాయంత్రం అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్లు అంగీకరించినట్లు వెల్లడించారు. ముద్దాయి ప్రేమ్‌కుమార్ అంగీకరించిన వివరాలను వెల్లడిస్తూ ప్రేమ్‌కుమార్



అక్కను, అశోక్‌కుమార్ గతంలో ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసగించాడు. దీనిని ఆసరా చేసుకొని ప్రేమ్‌కుమార్, అశోక్‌కుమార్ వద్ద అప్పుగా రూ.60 వేలు నగదు అప్పుగా తీసుకొని తర్వాత ఇస్తానని నమ్మించాడు. తాను తీసుకున్న అప్పునుఇస్తానని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డులోని ప్రాథమిక పాఠశాల వద్దకు ఫోన్ ద్వారా రప్పించి ముందస్తుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం తన అక్కను మోసం చేశాడని, ఇచ్చిన అప్పును తరచూ అడుగుతున్నాడన్న విషయాన్ని కక్ష్య పెంచుకొని హతమార్చేందుకు ఫోన్ ద్వారా పిలిచి ముందస్తుగా తాను తెచ్చుకున్న కత్తితో అతికిరాతకంగా రాడ్డుతో మోది, కత్తితో గొంతుక, చేతులు, కాళ్లు కోసి హతమార్చినట్లు అంగీకరించినట్లు డీఎస్పి వెల్లడించారు. నేరానికి వాడిన రాడ్డు, కత్తిని స్వాధీన పర్చుకొని ముద్దాయి గుగులోత్ ప్రేమ్‌కుమార్ (కిట్టు)ను అరెస్ట్ చేసి జ్యూడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పర్చుతున్నట్లు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్.ఐ. భూక్య శ్రీనివాస్, ఏఎస్ఐ సూర్య తదితరులు పాల్గొన్నారు.




## రూ. 50 లక్షలతో నిర్మించే రోడ్లకు ఎమ్మెల్యే సండ్ర భూమి పూజ



సత్తుపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

మారుమూల గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రూ. 50 లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్లకు సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య భూమి పూజ చేశారు. మండలంలోని రామానాగారం, గంగారం, బేతుపల్లి, తాళ్లమడ, రామగోవిందాపురం, నారాయణపురం గ్రామాలలో రూ 50 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సండ్ర భూమి పూజ చేశారు. పంచాయతీలోని మారు మూల గ్రామాలలో ప్రజల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ సీసీ రోడ్ల నిర్మాణాలను నిర్మించ తలపెట్టామని అన్నారు. గంగారం గ్రామంలో తాండ్ల సోల్యూషన్ అధినేత దాసరి మహేందర్‌రెడ్డి ఆర్థిక సహాయంతో గతంలో గంగారం గ్రామంలో రోడ్లు వేయడం జరిగిందని, మరలా రూ. 3 కోట్లతోరోడ్ల నిర్మాణాలకు సహకరించాలని అడగగా ఆయన ముందుకు వచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర తెలిపారు.

## ఏజెన్సీ జీవోలను పకడ్బందీగా అమలు చేయాలి

కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:



పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ,ఏజెన్సీ అలవెన్సుల జీవోలను ప్రభుత్వం సత్వరమే విడుదల చేయాలని ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ రామారావు డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులను చేపట్టాలని అన్నారు. పదోన్నతులు, బదిలీలు చేపట్టక 8 సంవత్సరాల నుండి ప్రభుత్వం తాత్సరం చేస్తూండటంతో ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ ఉపాధ్యాయులు లేక విద్యా వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. భాషా పండితుల అప్‌గ్రేడ్‌షన్ జీవోను అమలు చేస్తూ పదోన్నతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న డీఎలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి పాఠశాలలో స్వీపర్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశం అనంతరం ఖమ్మం జిల్లా టీటీఎఫ్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు డి. ఈర్యానాయక్, జిల్లా అధ్యక్షులుగా అజ్మీర బాబురావునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అజ్మీర బస్సీలాల్‌నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లాకావత్ శంకర్‌నాయక్, జిల్లా కోశాధికారిగా భూక్యా టంకునాయక్‌లు ఎన్నికైనారు. సమావే:ంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాంసింగ్‌నాయక్, జె. బస్సీలాల్‌నాయక్, బి సోమ్లా, దేవ్లా, రవి, గణేష్, శేఖర్, ప్రేమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్ రహీం కు సన్మానం

కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి డిప్యూటీ తహశీల్దార్ ఎండి రహీం ను జిల్లా అంబేద్కర్ యువసేన అధ్యక్షులు పగిడిపల్లి సతీష్ సోమవారం శాలువా కప్పి సన్మానించారు. డిటీగా బాధ్యతలు చేపట్టిన రహీంను సన్మానించారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి విధులను సమర్ధవంతంగా నిర్వహించి వృత్తికే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మౌనిక, అలీ అక్బర్, టైపిస్ట్ గాయత్రి, జూనియర్ అసిస్టెంట్ భాను, వీఆర్ఏలు మదన్, బావ్‌సింగ్, హేమంత్ పాల్గొన్నారు.

## నర్సరీలలో పనులను పరిశీలించిన ఎంపీడీవో గుప్తా



కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురం, ఊట్కూరు, కామేపల్లి, జోగ్గూడెం, జాస్తిపల్లి పంచాయితీలలో నర్సరీలలో మొక్కల పెంపకం నిమిత్తం నిర్వహిస్తున్న బ్యాగ్ ఫిల్లింగ్ పనులను సోమవారం ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. పనులను మరింత వేగవంతంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మొక్కల పెంపకం సామాజిక బాధ్యత అన్నారు. హరితహారం మణిహారం అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర రమేష్, పంచాయితీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 11 వేజ్ బోర్డును పరిష్కరించండి



సత్తుపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

11వ వేజ్ బోర్డును యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ (సింగరేణి కాలరీస్‌వర్కర్స్ యూనియన్) నేత వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో సోమవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య మరియు ముఖ్య సలహాదారుడు దమ్మాలపాటి శేషయ్య , బ్రాంచ్ కార్యదర్శి వీరస్వాములు మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు సత్వరమే పరిష్కరించాలని, ఇప్పటివరకు 7 సార్లు సమావేశాలు జరిగిప్పటికీ జీతాలు పెంచుతామని చెప్పడమే జరుగుతూ వస్తుందని వారు అన్నారు. కాని కార్మిక సంఘాలు వాటికి ఒప్పుకోకుండా డీపీఈ గైడ్ లైన్స్ రద్దు చేయాలని, 50 శాతం జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అలా జరగకపోతే ఫిబ్రవరిలో అన్ని కార్మిక సంఘాలు కలిసి సమ్మె నోటీసు ఇచ్చి మార్చిలో జరుప తలపెట్టిన సమ్మెకు సిద్ధం కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ధార భీమయ్య, ఆ సంఘ నాయకులు కృష్ణార్జునరావు, మల్లిఖార్జునరావు, మల్లిఖార్జునరావు, దమ్మాలపాటి నర్సింహారావు, ఎన్. రామకృష్ణ కె. వెంకటేశ్వర్లు, రవికుమార్, సుధాకర్‌రావు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వానకొండయ్య గుట్టను సందర్శించిన అధికారులు

దేవరుప్పుల, డిసెంబరు12 ప్రభాతవార్త :



శ్రీవానకొండయ్య గుట్టను సోమవారం అధికారులు సందర్శించి పరిశీలించారు. దేవరుప్పుల మండలంలోని శ్రీ వానకొండయ్య గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గుట్టపైకి ఘాట్‌రోడ్డు, కళ్యాణమండపానికి రూ. ఒకకోటి మంజూరు చేయగా దానికి సంబంధించిన అధికారులు సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కడవెండి, మాదాపురం ధర్మాపురం రెవెన్యూ గ్రామ ప్రజలందరు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయండి :



ప్రధాన మంత్రి రోజగర్ (టిఎంజివై) యువజన పథకం కింద రేజర్ల, సిద్దారం, తాళ్లమడ, మీదుగా నారాయణపురం వరకు రైతుల శ్రేయస్సు కోసం నిర్మిస్తున్నటువంటి రహదారి మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జిలు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే సండ్ర సూచించారు. 11 కి. మీటర్ల మేర ఈ పొలాల మధ్యలో నిర్మాణాన్ని ఈ రహదారి వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మధ్యలో కాలువల మీద నిర్మిస్తున్న రెండు బ్రిడ్జిలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆయన సూచించారు. సోమవారం ఎమ్మెల్యే సండ్ర స్వయంగా రహదారిమధ్య నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. ఆయన వెంట గ్రంథాలయ చైర్మన్ ఉమా మహేశ్వర రావు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి,సర్పంచ్ దేశిరెడ్డి రంగారెడ్డి,సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ చంద్రమౌలి, జేఇ వెంకటేశ్వరరావు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో లింగసమానత్వంపై అవగాహన



కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:

పాల్వంచలోని కేటీపీఎస్ ఉన్నత పాఠశాలలో లింగ సమానత్వంపై షీటీమ్, చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు లింగ సమానత్వం, మహిళలు, బాలికలు, పిల్లలపై నేరాలు ఆమె జట్టు పాత్ర, షీ టీమ్‌లను సంప్రదించే ఆర్గాలు, గృహ హింసలు, చైల్డ్‌లైన్ విధులు, క్రమశిక్షణ, గోల్ సెట్టింగ్, ట్రాఫిక్ నియమాలు, విద్య ప్రాముఖ్యతను వివరించారు. హెచ్ఎం సంగమేశ్వర్‌రావు, షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఐటిఐ అప్రెంటీషిప్ మేళాకు స్పందన

భద్రాచలం, ప్రభాతవార్త :



ఆర్ఐటిఐ భద్రాచలం (కృష్ణసాగర్)లో 12.12.2022 తేదీన ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీషిప్ మేళా నిర్వహించడం జరుగుతుందని, హైద్రాబాద్‌కు చెందిన కంపెనీలు థైసెన్‌క్రుప్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఎల్‌టీడీ, సోలార్ ప్రిమియర్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మరియు వి.ఎం.బంజారాలోని తల్లూరి స్పిన్నింగ్ మిల్ నుండి వాళ్ళ హెచ్.ఆర్.ప్రతినిధులు హాజరయ్యారు. 190 మంది అభ్యర్ధులు హాజరయ్యారు. వారిలో 116 మంది షార్ట్‌లిస్ట్ (సెలెక్ట్) చేయబడిన వారని ఐటిఐ ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మణ్ తెలియజేశారు. ఈ మేళాలో మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్, బి.రవీందర్‌రెడ్డి, ట్రైన్నింగ్ ఆఫీసర్, జీ.వెంకటేశ్వరరావు, ట్రైన్నింగ్ ఆఫీసర్ యం.రవికుమార్, (ఏ.టి.వో), ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన దున్న ఆదిత్యకుమార్ రూ.50వేలకు విరాళంను దేవస్థాన అదికారులకు సమర్పించారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన ఈయన దర్శనం అనంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిదిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్ధప్రసాద వితరణ గావించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్ధికసహాయం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని గణేష్‌నగర్‌కు చెందిర బీరకూరి వరలక్ష్మి కూతురు మీనా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన వరలక్ష్మికి తదుపరి కార్యక్రమాల నిమిత్తం చర్ల పద్మశాలి సంఘం, పలువురు దాతల సహకారంతో రూ.26వేల ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శేశెట్టి సాంబశివరావు, దొడ్డి తాతారావు, నీలి ప్రకాష్, చింతా నాగుబాబు, ఇర్సవడ్ల రాము, బండారు భరణి, దొడ్డి సూరిబాబు, దొడ్డా ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్‌లు చెల్లించవులో తీవ్ర జాప్యం చేస్తుందని, సకాలంలో డబ్బులు అందక బూర్గంపహాడ్ మండల లబ్ధిదారులు అనేక కష్టనష్టాలకు గురువుతన్నారని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు డి.పున్నంచంద్ విమర్శించారు. బూర్గంపహాడ్ మండలంలో ఆసరా పించన్‌ల లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతూ .. ప్రతి ఒక్క పాత ఆసరా పించన్‌దారులు రెండు, మూడు నెలల ఒకసారి వారి వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, కొత్తగా మంజూరు అయిన వారికి కొందరికి మాత్రం జమ ఏసి మిగతా వారికి నేటి వరకు జమ కాలేదని అన్నారు. రోజువారీ ఖర్చుకు ఫించన్ డబ్బులపై ఆధారపడుతున్నందన ఇంట్లో కుటుంబసభ్యులను అవసరాలకు అడగలేదక నానా ఇబ్బందులు పడుతున్నారని, డబ్బులేక వైద్యం చేయించుకోలేకపోతున్నందున వారి ఆవేదన అలకించి సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం ఫించన్‌లు విడుదల చేయాలని కోరారు.

# భద్రాచలానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విస్మరించిన బిఆర్ఎస్

**-నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే**

**-సీపీయం రాష్ట్ర సమితి సభ్యుడు బాబురావు**




భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బండారు చందర్రావు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు, భద్రాచలం సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్ మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య తగిన ప్రాదాన్యత ఇవ్వటం లేదని విమర్శించారు. విభజన సందర్భంగా భద్రాచలం నియోజకవర్గానికి, పూర్తి అన్యాయం బిజెపి ప్రభుత్వం చేసిందని తెలిపారు. వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇటీవల కేంద్రంలో రిజర్వేషన్ల పట్ల బిజెపి వైఖరిని బట్టి అర్ధమవుతుందని అన్నారు. భద్రాచలం పట్టణంలో వరదల వలన నష్టపోతున్న ప్రజానీకానికి ఐదు గ్రామపంచాయతీల సమస్యకు పరిష్కారం చూపించడంలో రెండు రాష్ట్రాలను సమన్వయం చేయటంలో బిజెపి పట్టించుకోలేదని అన్నారు. నియోజకవర్గంలో సాగునీటి, సంక్షేమం, అభివృద్ధి విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తుంటే స్థానిక శాసనసభ్యులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. స్థానిక శాసనసభ్యుడు నిర్లక్ష్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రాచలం నియోజకవర్గంలో అనేక రూపాలలో అన్యాయం చేసిన పల్లెత్తి మాటా కూడా మాట్లాడని అసమర్ధ ఎమ్మెల్యేగా స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య ఉన్నారని విమర్శించారు. ఈ నియోజకవర్గంలో పోరాడి నిధులు సాధించిన చరిత్ర ఉన్నదని అటువంటి పోరాటాలకు సిపిఎం ప్రజాప్రతినిధులు చట్టసభల్లోనూ, ప్రజా ఉద్యమాలను సమర్ధవంతంగా నిర్వహించి ప్రజా పోరాటాల ద్వారా నిధులు సాధించిన చరిత్ర ప్రజలకు తెలుసు అన్నారు. తమ కార్యకర్తల ద్వారా మంచివాడిగా ప్రచారం చేసుకుంటూ నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. దళిత బంధు పథకం విషయంలో తమ కార్యకర్తల ద్వారా అవినీతికి పాల్పడుతున్నట్లుగా వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని అన్నారు. భద్రాచలంలో ఇప్పటివరకు ఉన్న శాసనసభ్యులకు అవినీతి వచ్చ లేదని, ఇప్పుడు అటువంటి మచ్చని మూటకట్టుకోవద్దని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండలన సెలెక్షన్ ఎమ్మెల్యేలకు ఇవ్వకుండా అధికారుల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు. ఈ నాలుగేళ్ళ కాలంలో స్థానిక శాసన సభ్యుడి అసమర్ధతపై ప్రజలకు వివరణ ఇచ్చి, భవిష్యత్తులో ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమి చేస్తారో ప్రజలకు వివరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తీసుకునే పోరాటాలకు తము సహకరిస్తామని అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో పోరాడే చరిత్ర కమ్యూనిస్టులకు మాత్రమే ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సరెడ్డి, కారం పుల్లయ్య, కే.బ్రహ్మాచారి, పట్టణ నాయకులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు పాల్గొన్నారు.

# గిరిజన కార్మికుల ఆకిలి బాధలు ప్రభుత్వానికి పట్టదా

**-హాస్టల్ వర్కర్ల ధర్నాలో మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

గిరిజన కార్మికుల ఆకలి బాధలు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదని మాజీ పార్లమెంటు సభ్యులు ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ నాయకులు డాక్టర్ మీడియం బాబురావు ప్రశ్నించారు. హాస్టల్ వర్కర్ల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఐటిడిఏ కార్యాలయం ముందు చేపట్టిన 48 గంటల ధర్నాలు మిడియం బాబురావు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు ఆర్భాటపు ప్రచారం చేస్తుంది తప్ప గిరిజన కార్మికుల ఆకలి బాధలు మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్క నెల జీతం లేకుండా ఉండగలరా అని ప్రశ్నించారు. వందల కోట్ల ఆస్తులు కలిగిన ప్రజాప్రతినిధులకు ప్రతినెలా ఒకటో తారీఖున జీతం చెల్లిస్తున్న ప్రభుత్వం హాస్టల్ వర్కర్లకు మాత్రం 21 నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనంగా పేర్కొన్నారు. 21 నెలల నుండి ఔట్సోర్సింగ్ కార్మికులు వేతనం లేకుండా ఎలా జీవిస్తారనేటువంటి కనీస ఆలోచన కూడా ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆదివాసీల పట్ల ప్రభుత్వ వివక్షత ఆదివాసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపుతోందని ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు వాసం రామకృష్ణ ధొర వీమర్శించారు. సిఐటియు ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్లు ముందు చేపట్టిన నిరవధిక ధర్నాకు మద్దతును తెలియజేసి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ పెన్షనర్స్ యూనియన్ నాయకులు మురలి సంఘీభావాన్ని తెలియజేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని సూచించారు.

**-వేతనాలు చెల్లించకపోతే నిరవధిక మెరుపు సమ్మె చేస్తాం**

48 గంటల ధర్నా తర్వాత కూడా ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోతే నిరవధిక మెరుపు సమ్మె చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వేతనాల సమస్యపై ఇప్పటికే అన్ని స్థాయిల అధికారులకు ఎంత పత్రాలు ఇచ్చామని వారు స్పందించకపోవడం మూలంగానే ధర్నా చేయాల్సి వచ్చిందని ఆయన స్పందించకపోతే నిరవధిక సమ్మె చేయక తప్పదని పేర్కొన్నారు. ప్రభుత్వం బకాయి వేతనాలను చెల్లించాలని, డైలీ స్థానంలో ఔట్సోర్సింగ్ విధానాన్ని తీసుకురావాలని ప్రతిపాదనలన్నింటినీ విరమించుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ రాష్ట్ర కమిటీ సభ్యులు అనంత రాములు, నాయకులు జలంధర్ సమ్మక్క, స్వరూప, ముత్తయ్య, రామతులసి, లక్ష్మి, వీరభద్రం, బొర్రయ్య, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒరియెంటేషన్ కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్స్‌కు సోమవారం ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ .. ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత, ఎన్ఎస్ఎస్‌లో చేరడం వలన కలిగే పర్సనాలిటీ డెవెలప్‌మెంట్, సేవ పట్ల చిన్ననాటి నుండి కలిగే భావన పెరుగుతుందని, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించి సమాజ శ్రేయస్సు కొరకు పనిచేసే అవకాశం కలుగుతుందని విద్యార్ధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీనివాసరావు, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.



# రమేష్ కంటి ఆస్పత్రి ఎదుట బాధితుల ధర్నా

-వైద్యం వికటించి బాలిక కన్ను కనిపించట్లేదని ఆరోపణ- నా వైద్యంలో ఎటువంటి లోపం లేదంటున్న కంటి వైద్యుడు





మధిర, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

కంట్లో నలుసు పడిందని కంటి వైద్యుని వద్దకు తీసుకువసేనత ఆయన చేసిన వైద్యంతో అసలు కన్నె కనిపించకుండా పోయిందని ఆస్పత్రి ఎదుట బాధిత బాలికతో పాటు తల్లిదండ్రులు ధర్నా చేపట్టారు. మధిర పట్టణంలోని రమేష్ కంటి ఆస్పత్రి ఎదుట సోమవారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండలం కాసారం గ్రామానికి చెందిన షర్మిల (11) అనే విద్యార్థిని కంట్లో నలుసు పడిందని ఆమె తల్లిదండ్రులు 4రోజుల క్రితం మధిరలోని రమేష్ కంటి ఆస్పత్రికి తీసుకువచ్చారు. బాలికను పరీక్షించిన వైద్యుడు రమేష్ ప్రథమ చికిత్సతో పాటు అవసరమైన మందులను కంటి డ్రాప్స్‌ను రాసి ఇచ్చారు. కాగా ఈ వైద్యం అనుసరించినప్పటికి బాలిక కంటి సమస్య పరిష్కారం కాకపోగా ఆ కన్ను కనిపించని పరిస్థితికి చేరుకుందని బాలిక తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఆస్పత్రి ఎదుట తమ కూతురికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాలిక తల్లిదండ్రులతో పాటు సంబంధికులు దర్నాకు దిగారు. ఈ విషయాన్ని తెలుసుకునన మధిర పట్టణ ఎస్సై సోమ సతీష్‌కుమార్ ఆస్పత్రి వద్దకు చేరుకొని విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబం వ్యక్తం చేసిన ఆరోపణలపై వైద్యుడు రమేష్‌ను ఎస్సైతో పాటు విలేకరులు వివరణ అడిగిన క్రమంలో వైద్యుడు రమేష్ తాను బాలికకు అవసరమైన ప్రథమ చికిత్స నిర్వహించానని ఆ రోజున పరిస్థితులకు అనుగుణంగా టాబ్లెట్లను కంటి చుక్కల మందులను రాయడం జరిగిందని తెలిపారు. తాను చేసిన వైద్యం వలన బాలికకు ఎటువంటి సమస్య ఉత్పన్నం కాదని పేర్కొన్నారు. బాలికను ఆమె తల్లిదండ్రులను మెరుగైన కంటి వైద్యం కోసం విజయవాడ కానీ మరి ఇతర ప్రాంతానికి గాని తీసకువెళ్ళాలని సూచిస్తున్నట్లు పేర్కొన్న వైద్యుడు తన వైద్యం పట్ల బాలికకు నష్టం జరిగితే తాను శిక్షార్హులుగా బాధ్యతను తీసుకుంటానని పేర్కొనారు. ఈ విషయమై బాలిక తల్లిదండ్రులకు నచ్చచేప్పేందుకు చేసి ప్రయత్నాలు విఫలమయ్యాయి. వైద్యుని వైద్యం వల్లనే తన కూతురికి ఈ పరిస్థితి నెలకొన్నదని, నిరుపేద కుటుంబానికి చెందిన వారిని మెరుగైన వైద్యం చేయించే స్థోమత తమకు లేదని, వైద్యుడు రమేష్ తన కూతురికి మెరుగైన వైద్య సేవలను చేయించాలని షర్మిల తల్లిదండ్రులు డిమాండ్ చేయడం, దర్నా కొనసాగించారు. ఎట్టకేలకు పలు రాజకీయ పార్టీ జిల్లా నాయకులు జోక్యం చేసుకొని బాలికకు వైద్యం చేయించేందుకు డాక్టర్ ఒప్పించడంతో షత్మిలను విజయవాడలోని ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాలకు మెరుగైన వైద్యం కోసం స్వయంగా వైద్యుడు రమేష్ వెంట తీసుకొని వెళ్ళారు.

# ఇంటికో మనిషి... ఊరుకో బండి తరలిరావాలి: పోతినేని

చింతకాని, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

ఇంటికో మనిషి... ఊరుకో బండి... తరలివచ్చి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు సోమవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఐఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టి రైతును భూమి నుండి దూరం చేసే చట్టాల అమలుకు పూనుకుందన్నారు. 2022నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం రైతులకు వస్తున్న ఆదాయాన్ని



దెబ్బతిసే విధానాలను కొనసాగిస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందని, వీటి నివారణకు రుణమాఫీ చేయాలని రైతు సంఘాలు కోరుతుంటే కార్పొరేట్ శక్తులకు రూ. 11లక్షలు రాయితీలు ఇచ్చిందని విమర్శించారు. వ్యవసాయ కార్మికుల శ్రేయస్సు కోరుతూ ఈ నెల 29,30,31వ తేదీల్లో ఖమనమంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలకు ముఖ్య అతిథదిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరౌతున్నారు. చింతకాని మండలం నుంచి పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు వ్యవసాయ కార్మికులు హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేవంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరారవు, జిల్లా నాయకులు సామినేని రామారావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వత్సవాయి జానకిరాములు, మండల కమిటీ సభ్యులు తోటకూర వెంకటనర్సయ్య, ఆలస్యం రవి, రాచబంటి రాము, కాటబత్తిన వీరబాబు, షేక్ జానీమియా, కూచిపూడి బుచ్చిబాబు, గడ్డం రమణారావు, పులియజ్ఞ, నారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్పీ మోహన్ వైద్య ఖర్చులకు సాయం



కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న కామేపల్లి క్లష్టర్ సీఆర్పీ జి.మోహన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం టీఎస్ యుటీఎఫ్ కామేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సేకరించిన సొమ్మును మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. రూ.12వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో టీఎస్ యుటీఎఫ్ మండల కృషిని అభినందించారు. మోహన్, కుటుంబ సభ్యులు టీఎస్ యుటీఎఫ్ మండల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు ఎం.నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కోశాధికారి సోమయచారి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మధిర,డిసెంబర్ 12, ప్రభాతవార్త :

పెద్దగోపతి నుండి మధిర 132కెవి సబ్ స్టేషన్ వరకు జరుగుతున్న నూతన విదునయత్ టవర్ల నిర్మాణ పనులలో భాగంగా మంగళవారం నుండి అనగా 13,14,15,16వ తేదీలలో 4రోజుల పాటు మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు మండలాలకు 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎడీఇ అనురాధ సోమవారం తెలిపారు. అదే విధంగా పగటిపూట విద్యుత్ సరఫరా నిలిపివేయబడుచుండుట వలన వ్యవసాయ పంట పొలాలకు నీటి సరఫరాలో రైతులకు ఇబ్బంది తలెత్తకుండా వ్యవసాయ మోటార్లకు రాత్రి 10గంటల నుంచి ఉదయం 9గంటల వరకు విద్యుత్ సరఫరా చేయబడతుందని, కావున వినియోగదారులు సహకరించవల్సిందిగా ఎఈఇ కోరారు.

## కామేపల్లిలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 39వ, రోజు సోమవారం లచ్చాతండా పీఠం, మణికంఠ పీఠం స్వాములు సంయుక్తంగా పడిపూజ నిర్వహించి అన్నదానం చేశారు. ఈ వేడుకలలో అయ్యప్ప భక్త మండలి పీఠం గురుస్వాములు తంగిల్లపల్లి తిరుపతయ్యస్వామి, కన్నమాల రాంబాబు గురుస్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు గురుస్వామి, భాగం రామారావు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, బంజారా వెంకన్నస్వామి, తాతా నరేష్‌స్వామి, నవీన్‌స్వామి, రామస్వామి, తిరుపతయ్యస్వామి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## భట్టి విక్రమార్క నిదులతో సిమెంట్ రోడ్డులు



బోనకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

గోవిందాపురం ఏ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఎమ్మెల్యే సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్డును ఎస్సీ కాలనీ యంగల జానమ్మ ఇంటి దగ్గర నుండి బుశిపోగు సైదులు ఇంటి వరకు పోయడం జరిగిందని మన ఎమ్మెల్యే భట్టి విక్రమార్క నిధులతో సిమెంట్ రోడ్డులు చాలా కంప్లీట్ చేయగలిగామని సర్పంచ్ భాగం శ్రీనివాసరావు సోమవారం పేర్కొన్నారు. ఎస్సీ కాలనీ వాసులు మల్లు భట్టి వినరకమార్కకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఇస్రం బుజ్జి, గండమాల రాయప్ప, మేడి ఏసుదార, సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ బృందం

బోనకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :



ఆళ్ళపాడు గ్రామంలోని గత 8సంవత్సరాలుగా పక్కా ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబాల గురించి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌ని కలిసి కుటుంబాలకు అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు మంజూరు చేయవల్సిందిగా ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున ధరఖాస్తు అందజేశారు. స్పందించి జాయింట్ కలెక్టర్ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అతి కొద్ది రోజుల్లోనే ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పారా వెంకటమోహన్‌రావు, బోనకల్ మండల బీసీ సెల్ మండల కమిటీ అద్యక్షులు కందుల పాపారావు, ఆళ్ళపాడు ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ స్ట్రిప్ లైటింగ్ ప్రారంభం

మధిర, డిసెంబర్ 12, ప్రభాతవార్త :



మధిర పట్టణాన్ని మరిన్ని సుందరకరణ అబివృద్ధి పనులతో వ ా ం ు గ ా చేయనున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న సెంట్రల్ లైటింగ్ స్తంబాలకు ఏర్పాటు చేసిన ట్రిప్ లైటింగ్ నో ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత జయకర్‌తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు పట్టణంలో కొనసాగుతున్న వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులను మధిర చెరువు ఆధునికరణ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఎనిమిదేళ్లుగా బంగారు తెలంగాణ దిశగా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అవుతున్నాయని అన్నారు. మధిర పట్టణాన్ని చరిత్రకు తలమానికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం చేపడుతున్న అమలులో ఉన్న అభివృద్ధి పనులకు తోడుగా త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీకారం చుట్టమన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, వెంకటరెడ్డి, కమిషనర్ అంబటి రమాదేవి, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిత్తారు, నాగేశ్వరరావులతో పాటు మధిర పట్టణ నాయకులు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.




# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



జనవరి 1,2 తేదీల్లో జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే వైకుంఠ ఏకాదశి మహోత్సవాల్లో పాల్గొనాలని భద్రాచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శివాజీ ఆహ్వానం పలికారు. ఆహ్వాన పత్రికలను అందించారు. ఏర్పాట్ల గురించి కలెక్టర్ ఈవోను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రవీందర్‌లు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

*పాల్వంచ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్యస్కూల్‌కి చెందిన 12 మంది విద్యార్థులు మణుగూరులో ఆదివారం జరిగిన ఇంటర్‌స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని పతకాలు, షీల్డ్‌లు, టోర్ఫీని సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నాగేశ్వర్‌రావు, సీ ఇంచార్జి నరేష్, వర్ధిని, కోటేశ్వరరావు, కరాఏట మాస్టర్ పవన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్‌లో సోమిరెడ్డి సమక్షంలో చేరికలు

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ మెయిన్ వర్క్‌షాప్ కార్మికులు ఉద్యోగులు టర్నర్స్, ఎలక్ట్రీషియన్లు సుమారు 25 మంది తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘంలో కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి సమక్షంలో చేరికలు జరిగాయి. సీఎం కేసీఆర్ కార్మికుల పట్ల చూపుతున్న ఆదరణ, కార్మికుల సంక్షేమం, కార్మికుల యోగ క్షేమాలకై కార్మికుల పక్షపాతిగా కారిర్మకుల పెన్నిదిగా కంకణ బద్దులై ఉన్న ఆయన కార్యదక్షతకు ఆకర్షితులై టీబీజీకేఎస్‌లో చేరారన్నారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కార్యనిర్వామక అధ్యక్షుడు కెంగెర్ల మల్లయ్యలకు నేతృత్వంలో కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ పాటుపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, రామ్ లక్ష్మణ్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, రమేస్, తిరుపతిరావు, నరేష్, వలస కుమార్, ఒరెం నాగరాజు, శ్రీనివాస్, కోదండరాం, ప్రదీప్, వలస కుమార్, కోదండరాం, కిరణ్, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.



# విధులను అంకితభావంతో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

ముక్కోటి మహోత్సవాలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్దేశించిన పనులను నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా మన్ననలను పొందే విధంగా ఏర్పాట్లు చేయాలని, మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్‌శాఖ చేపట్టాలన్నారు. హంసవాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ రోహిత్‌రాజు, దేవస్థానం ఈవో శివాజీ, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, డీపీవో రమాకాంత్, డీసీవో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో దయానందస్వామి, డీఆర్‌వో అశోక్ చక్రవర్తిలు పాల్గొన్నారు.




# సంఘంలో పాస్‌బుక్ లేకుండా కొనసాగుతున్నారు : కరుటూరి

*ములకలపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*



ములకలపల్లి సొసైటీలో 1200 మంది రైతులు పాస్‌బుక్‌లు లేకుండా కొనసాగుతున్నారని, దీనివల్ల సంఘ అభివృద్ధికి తీవ్ర నష్టం జరుగుతుందని సొసైటీ మాజీ అధ్యక్షులు కరుటూరి కృష్ణ అన్నారు. ములకలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాస్‌బుక్‌లు లేకుండా సొసైటీలో కొనసాగుతున్న రైతులు, డైరెక్టర్లను తొలగించాలని, వారిని తొలగిస్తేనే సొసైటీ అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. తాను పనిచేసిన కాలంలో సంఘంలో రూ.56లక్షలు టర్నోవర్‌తో ఉందని, 2019-2020 నాటికి తన హయాంలో అదికాస్తా రూ.12కోట్లకు వెళ్లిందని, జిల్లాలోనే తమ సొసైటీ ప్రథమస్థానంలో నలిచిందని గుర్తుచేశారు. ఇప్పటికైనా సంఘంలో పాస్‌బుక్‌లు లేకుండా డైరెక్టర్లు, సభ్యులుగా కొనసాగేవారిని తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై అధికారులు సకాంలో చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతానని హెచ్చరించారు.

# పాత్రికేయులకు సంగీత దర్శకుని సన్మానం

*ములకలపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

తనకున్న టాలెంట్, కృషి, పట్టుదలతో సంగీతరత్న అవార్డును దక్కించుకున్న సంగీత దర్శకుడు గంటా రమేష్ సోమవారం మండల కేంద్రమైన ములకలపల్లిలోని రైతువేదికలో పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పాత్రికేయులు తనకు అండగా నిలిచి అన్నివిధాలుగా ప్రోత్సహించినందుకే తనకు సంగీతరత్న బిరుదు వచ్చిందని, తనవంతు బాధ్యతగా పాత్రికేయులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆయన మండలంలోని పాత్రికేయులకు శాలువాతో ఘనసత్కారం చేశారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి, సభ్యులు ముదిగొండ శ్రీనివాసరావు, పువ్వాళ్ల శ్రీనివాసరావు, మడివి రాంబాబు, అడపా సురేష్, రాము, రామ్మోహన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు క్రాఫ్‌లోన్ ఇవ్వకుండా మోసం చేస్తున్న మేనేజర్

## -స్టేషన్‌లో రైతు ఫిర్యాదు

*ములకలపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

ఓ రైతు బ్యాంకును సంప్రదించి తనకున్న భూమికి క్రాఫ్‌లోన్ ఇవ్వాలని అడగ్గా రూ.1.30లక్షలు మేనేజర్ మంజూరు చేశారు. అయితే మంజూరు చేసిన రూ.1.30లక్షల్లో రూ.30వేలు ఇన్సూరెన్స్ నిమిత్తం కట్టాలని ఆ రైతును మేనేజర్ అడిగాడు. దీనికి ససేమిరా అనడంతో తనకు మంజూరైన రూ.1.30లక్షలను తన అకౌంట్‌లోనే ఉంచి హోల్డ్‌లో పెట్టాడు. సదరు రైతు ఎన్నిసార్లు బ్యాంకుకు వెళ్లినా మేనేజర్ ఆ డబ్బును ఇవ్వకుండా అలాగే తాత్సారం చేయడంతో ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని మాధారం గ్రామానికి చెందిన ధర్మరాజుల రాంబాబు అనే రైతు పూసుగూడెంలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్దకు వెళ్లి క్రాప్‌లోన్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఆయన భూమికి సంబంధించి మేనేజర్ రూ.1.30లక్షలు మంజూరు చేశారు. ఆ సమయంలో రైతును ఇన్సూరెన్స్ రూ.30వేలు చేయాల్సి ఉంటుందని, అలా చేస్తేనే నగదు ఇస్తానని చెప్పాడు. రైతు ఇన్సూరెన్స్‌కు ఒప్పుకోకపోవడంతో మంజూరు చేసిన నగదును అతని ఖాతాలోనే హోల్డ్‌లో ఉంచాడు. ఆ రైతు డబ్బు కోసం బ్యాంకుకు ఎన్నిసార్లు వచ్చినా హోల్డ్‌లో ఉన్న అకౌంట్ ఓపెన్‌చేయబోమని మేనేజర్ చెప్పడంతో సోమవారం ఆ రైతు రాంబాబు ములకలపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# మాడిశెట్టి కుటుంబానికి తాటి పరామర్శ

*ములకలపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మాధారం గ్రామానికి చెందిన పాత్రికేయుడు మాడిశెట్టి రాజేందర్ తండ్రి మాడిశెట్టి కృష్ణమూర్తి ప్రథమ వర్ధంతికి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి రాజేందర్, కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట యూత్ మండల అధ్యక్షుడు జహీర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి, బుగ్గారపు సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ పోతుగంటి క్రాంతి, ఊకంటి చిట్టిబాబు, మిర్యాల వెంకటేశ్వరరావు, సంగీత దర్శకుడు గంటా రమేష్, పాత్రికేయులు ఉన్నారు.



# అక్రమ పద్ధతిలో నియామకాలు చేపట్టిన వాటిపై చర్యలు తీసుకోవాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:* అక్రమ పద్ధతిలో నియామకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల హాజరు, ఈపీఎఫ్, ఈఎస్ఐ బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కీలక విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు కలిసి లక్షల రూపాయలు వసూలు చేసి అక్రమ పద్ధతిలో నియామకాలు చేపట్టారని, నియామకాలు చేపట్టిన వారిలో 90 శాతానికి పైగా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటం బట్టే అవినీతి ఏ విధంగా జరిగిందో అర్థం అవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కార్మికుల హాజరు, ఈపీఎఫ్, ఈఎస్ఐలు బహిర్గతం చేసి అక్రమ పద్ధతిలో చేపట్టిన నియామకాలను రద్దు చేసి నోటిఫికేషన్ ద్వారా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి గందం మల్లికార్జున్, నాగుల రవికుమార్, శనిగరపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్, మంగ, అనూష, రుక్మిణి పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో స్టాండింగ్ కమిటీ సమావేశం



*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:* బొగ్గు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహల్లాద్ జోషి అధ్యక్షతన 48వ భద్రతకు సంబంధించిన స్టాండింగ్ కమిటీ సమావేశం ఢిల్లీలో జరిగింది. బొగ్గుశాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా, కోలిండియా సీఎండీ ప్రమోద్ అగ్రవాల్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా బొగ్గు రంగ బీఎంఎస్ ఇంచార్జి కే.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... బొగ్గు ఉత్పత్తిలో అవుట్‌సోర్సింగ్‌ను విపరీతంగా పెంచడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులందరూ తమ, కంపెనీ భవిష్యత్తు గురించి చాలా ఆందోళన చెందుతున్నారని, అవుట్ సోర్సింగ్‌ను తగ్గించి, ఖాళీల్లో పర్మినెంట్ సిబ్బందిని సక్రమంగా నియమించాలని మంత్రిని కోరారు. 11వ వేతన సవరణ ఒప్పందంలో జరుగుతున్న జాప్యం కారణంగా పారిశ్రామిక అశాంతి తలెత్తే ప్రమాదముందని అన్నారు. కోలిండియా, సింగరేణి కాలరీస్‌లో మొత్తం కార్మికులు యాజమాన్య మొండి వైఖరికి వ్యతిరేకంగా 9.12.22న తీవ్ర నిరసన తెలిపారు. సత్వర ఒప్పందం జరగకుంటే కార్మికులు సమ్మె చేసేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈఎంపీఎఫ్ ఆర్గనైజేషన్ పరిపాలనను ప్రక్షాళన చేయాలని, ఆన్‌లైన్ సిస్టంను ప్రవేశపెట్టి కార్మికుల ఖాతాలు త్వరగా సెటిల్‌మెంట్ అయ్యేటట్లు చూడాలని మంత్రిని కోరారు.

# గోర్‌మాటి సమ్మేళనం విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



*పాల్వంచ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:* గోర్‌మాటి సమ్మేళనం విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిఆపరు. ఈ సందర్భంగా నిర్వాహకులు రమేష్‌రాథోడ్ మాట్లాడుతూ... ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన గోర్‌మాటి సమ్మేళ్ళనం ఘంనగా జరగడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపి కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటీవ్ అధికారి భూక్యా గనియా నాయక్, రమేష్ రాథోడ్, చందు నాయక్, హిరస్ గాంధీ, బీఎస్ రావు, సురేష్ పాడ్యా, శంకర్ నాయక్, రాంచందర్ నాయక్, ఈశ్వర్‌నాయక్, రమేష్, బాబురావు, జగన్ బాదావత్, సపావత్ బాలకృష్ణ, ఇస్లావత్ రాందాస్, దుర్గాప్రసాద్, బాలాజీలకు ఇంకా పేరుపేరున ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జటావత్ మోతీలాల్, ములావత్ పూర్ణ, పట్టణ పోలీస్, మున్సిపల్ కమిషనర్‌కు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో రాందాస్, మంగీలాల్, మాలోత్ వీరు నాయక్, ప్రియాంక, శ్రీదేవి, గీత, మాలోత్ నాగేశ్వరరావు, బాలాజీ తదిరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దు

**- జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి**



*చంద్రుగొండ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:* రైతుల కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిందని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం గానుగపాడు సహకార సంఘం ఆధ్వర్యంలో తిప్పనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. దళారుల మాటలు నమ్మి బయట వ్యక్తులకు ధాన్యాన్ని తక్కువ ధరలు విక్రయించవద్దని రైతులకు సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని గ్రామాఒల్ల ఏర్పాటు చేయడంతో పాటు రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు సైతం ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, సయ్యదఖ్ రసూల్, సర్పంచ్ ధరావత్ పార్వతి, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి, రైతుబంధు సేమితి మండల కో ఆర్డినేటర్ గాదె లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# ఆర్‌సీహెచ్‌పీ ఉద్యోగులకు గిఫ్టులు పంపిణీ

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో సీఈఆర్ క్లబ్ సభ్యులకు గిఫ్టులను అందజేశారు. హెచ్‌వోడీ వి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని గిఫ్టులు అందించారు. ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, అజ్మీరా శ్రీనివాస్, ఎస్‌కే గౌస్, కేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, నిమ్మల రాజేశ్వరరావు, శ్రీనివాస్, శంకర్‌బాబు, మహేష్, కే.శ్రీనివాస్, దుర్గాప్రసాద్, మల్లయ్య, మదనయ్య, అనీల్ పాల్గొన్నారు.



# ముగిసిన స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీ

**- పాల్గొన్న డైరెక్టర్ (ఫైనాన్స్) బలరాం**

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*




కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీ 2022 సోమవారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ఫైనాన్స్) బలరాం పాల్గొని ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ గౌరవ వందనం స్వీకరించారు. బాల్యం నుంచే అసూయ, ద్వేషం, స్వార్థం లేకుండా సత్ప్రవర్తనతో మంచి పౌరులుగా ఎదగాలని, తోటి వారికి సహాయపడాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్య, ఆనందరావు, కార్పోరేట్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి, సీఎంవోఏఐ కార్పోరేట్ అధ్యక్షుడు ఎంఆర్‌జీకే మూర్తి, శ్రీనివాసరావు, శారద, సుశీల్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

# రేపు కార్పోరేట్‌లో పెన్షన్ అదాలత్

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని ఈ నెల 14 వ తేదీన కార్పోరేట్ కార్యాలయంలోని న్యూ కాన్ఫరెన్స్ హాల్‌లో మద్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. ఈ సమావేశానికి సీఎంపీఎఫ్ అధికారులు కూడా హాజరవుతారని, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారని అన్నారు. పెన్షనర్లు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి "శ్రీముత్యాలమ్మతల్లి"

**-దుమ్ముగూడెంలో శ్రీముత్యాలమ్మ జాతర నిర్వహణకు సన్నాహాలు**

**-ఎంతో ప్రసిద్ధిగాంచిన అమ్మవారి దేవాలయం**

**-ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగవైభవంగా జాతర నిర్వహణ**

**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతిపెద్ద జాతరగా దుమ్ముగూడెం జాతర**

**-ఫిబ్రవరి 06 నుండి మార్చి 14 వరకు 22వ జాతర నిర్వహణకు సన్నాహాలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భక్తులు తాము కోరిన కోరికలు తీర్చే తల్లిగా ప్రసిద్ధిగాంచి ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్రం నలుమూలల ప్రసిద్ధిగాంచిన అమ్మగా శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ఎంతో పేరుప్రతిష్టలు ఉన్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నదీతీరాన తరతరాలుగా వెలసిన గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి భక్తుల్లో ఎంతో ప్రగాఢ విశ్వాసం ఉంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అమ్మవారి జాతరను గ్రామస్తులు భక్తుల సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. తెలంగాణ రాష్ట్రంలోనే ముత్యాలమ్మ అమ్మవారికి ఇంతపెద్ద దేవాలయం మరెక్కడా లేదు. భక్తులకు ప్రగాఢ విశ్వాసం,



నమ్మకంతో అమ్మవారి దేవాలయానికి వస్తూ తాము ఎదుర్కొంటున్న కష్టాలను మనస్సులో అమ్మవారికి చెప్పుకుంటుంటారు. తాము మొక్కిన మొక్కుబడులు చెల్లించుకొనుటకు అమ్మవారి దేవాలయానికి జాతర సమయంలో అత్యదిక మంది భక్తులు వచ్చి మొక్కలను చెల్లించుకుంటుంటారు. గ్రామస్తులే స్వచ్ఛందంగా భక్తుల సహకారంతో దేవాలయాన్ని దినదినాభివృద్ధి చేస్తూ అమ్మవారి పేరు ప్రతిష్టలు నలుమూలలా చేరేలా స్వచ్ఛందంగా దేవాలయం వద్ద అమ్మవారి సేవలో పనిచేస్తుంటారు.

**-ప్రతి మంగళవారం అమ్మవారికి ప్రత్యేకపూజలు**

శ్రీముత్యాలమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి డప్పువాయిద్యాలు, మేలతాళాలు, దూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ నిర్వహిస్తుంది. ప్రతి మంగళవారం భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులవుతుంటారు.

**-ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి అమ్మవారి జాతర**

శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి మాఘమాసంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. తొమ్మిది రోజుల పాటు అమ్మవారి జాతరను దేవాలయ కమిటీ వారు నిర్వహించి 9 రోజుల పాటు అమ్మవారిని నూతన పట్టువస్త్రాలతో ప్రతిరోజు అలంకరించి జాతరకు వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ 9 రోజుల జాతరలో అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను ఈ జాతర సమయంలో మూడు ఊరేగింపులుగా గ్రామపూర వీదులలో వెళ్తూ భక్తులు



ఇచ్చే ప్రసాదాలను, హారతులను స్వీకరిస్తుంటారు. అమ్మవారి జాతరను చూడుటకు రెండు కళ్ళు జరిపోవు, నిత్యం విద్యుత్ దీపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, ఈ కార్యక్రమాలను తిలకించేందుకు



వివిధ ప్రాంతాల నుండి వేలసంఖ్యలో భక్తులు వచ్చి జాతరలో పాల్గొంటారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే అతిపెద్ద జాతరగా పిలవబడుతున్న శ్రీముత్యాలమ్మవారి జాతరకు అనేకమంది మం త్రులు, ఎంఎ ల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు.



**-ఫిబ్రవరిలో అమ్మవారి జాతర నిర్వహణకు ఏర్పాట్లు**

ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే శ్రీముత్యాలమ్మవారి 22వ జాతరను నిర్వహించేందుకు దేవాలయ కమిటీ తేదీలు ఖరారు చేసి ప్రచారం నిర్వహి స్తుంది. 06.02.2023వ తేదీ నుండి 14.02.2023తేదీల వరకు 9 రోజుల పాటు జాతర నిర్వహించేందుకు దేవస్థానం కమిటీ అన్ని ఏర్పాట్లను నిర్వహిస్తుంది. జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. ఆలయ కమిటీ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు ఈ జాతరను విజయవంతం చేయుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**-అమ్మవారి జాతరలో ఆఖరి ఊరేగింపు హైలైట్**

ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే అమ్మవారి జాతరలో జాతర చివరి రోజు 9వ రోజు అమ్మవారి ప్రతిరూపాలైన గరగల ఊరేగింపు కార్యక్రమం వేలసంఖ్యలో జనసమూహంతో డప్పువాయిద్యాలు, మేళతాళాలు, విచిత్ర వేషధారణలు, బాణసంచా నడుమ ఉరేగింపు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఊరేగింపును చూడడానికి వేలసంఖ్యలో భక్తులు దుమ్ముగూడెం గ్రామం తరలివస్తుంటారు.

# ఎమ్మెల్యే రేగాకు ప్రజా సమస్యలు పట్టవా

**-గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి**

**-మణుగూరు మండల సీపీఐ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12:*

దళితబంధు పేరుతో పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారని, గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఎమ్మెల్యే రేగా కాంతారావుకు ప్రజా సమస్యలు పట్టవా అని సీపీఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి అక్కి నర్సింహారావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సొందే కుటుంబరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్యలు




అన్నారు. మణుగూరు పట్టణంలో స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో పేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్ రూం ఇళ్లు నేటికి ఇవ్వలేదన్నారు. పినపాక నియోజకవర్గంలో ఎంత మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చారో చెప్పాలని వారు ప్రశ్నించారు. మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో డబుల్ బెడ్ రూంలు నేటికి అర్హులకు ఇవ్వలేదన్నారు. దళితులకు 3 ఎకరాలు భూమి ఇస్తామని హామీ ఏమైందన్నారు. నేడు దళితబంధు పేరుతో ఇతర పార్టీ కార్యకర్తలను చేర్చుకోవడం ఎంటని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని మిమ్ములను ప్రతిపక్షాలు కలిసి గెలిపిస్తే మీరు గెలిచి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలో చేరి నేడు ప్రతిపక్షాలు లేకుండా చేయాలని చూడటం సరికాదన్నారు. ప్రజా సమస్యలు తీర్చాల్సిన బాధ్యత మీపైనే ఉందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నీ, నా భేదం లేకుండా ప్రజలందరికి అందేలా చూడాలని అన్నారు. పార్టీతో నిమిత్తం లేకుండా దళితబంధు అర్హులకు ఇవ్వాలని అన్నారు. ప్రజాసమస్యల కోసం సీపీఐ పార్టీ అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని వారు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సీటీ స్టైల్ జిమ్ విద్యార్థులకు బంగారు పథకాలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

ఈ నెల 11, 12వ తేదీలలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్‌లో ఎక్యుప్డ అన్ ఎక్యుప్డ్ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు బంగారు పథకాలు సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. జూనియర్ విభాగంలో 66 కేజీల విభాగంలో మోదం వంశీకి అన్‌ఎక్విప్డ్‌లో బంగారు పథకము, మాస్టర్స్ రెండో విభాగంలో 74 కేజీల విభాగంలో భద్రాచలం సుధా జ్యూయలరి షాపు యజమాని మహంతి వెంకట కృష్ణాజి అన్‌ఎక్యుప్డులో బంగారు పతకము ఎక్యుప్డులో బంగారు పథకము, 83 కేజీల విభాగంలో ఎండి.అబ్బాస్ అన్‌ఎక్విప్డులో బంగారు పథకము ఎక్యుప్డులో బంగారు పథకము, ఎక్విప్డ్‌లో బంగారు పథకములు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ గెలిచిన క్రీడాకారులందరూ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.విరామిరెడ్డి యొక్క కఠోర శిక్షణ వలనే సాధ్యమైందని క్రీడాకారులు తెలిపారు. వీరు గతంలో కూడా భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లెందు, ఖమ్మం, వరంగల్, హైదరాబాదులలో జరిగిన ఎన్నో పోటీలలో పథకాలు సాధించినట్లు కోచ్ జి.వి.రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను పట్టణంలో అన్ని క్రీడా సంఘాలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు, పట్టణ వర్తకులు, సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు తదితరులు అభినందించారు.




# ఎఫ్ఆర్‌వో కుమార్తెను అభినందించిన కలెక్టర్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

గత నెల గొత్తికోయల చేతిలో హత్యకు గురైన అటవీశాఖ అధికారి చలమల శ్రీనివాసరావు కుమార్తె, శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని చలమల కృతికను జిల్లాకలెక్టర్ అనుదీప్ అభినందించారు. 8వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ లాంగ్‌జంప్ విభాగంలో చిన్నారి బంగారు పతకం



సాధించింది. ఈసందర్భంగా కలెక్టర్ ఆయనను ప్రశంసించారు. మరిన్ని విజయాలు సాధించి దివికేఉగిన మీ తండ్రి, మన జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్థసారధి పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన టీయుడబ్ల్యుజె జర్నలిస్టుల బృందం

**18న జరిగే ఉమ్మడి జిల్లాల మహాసభలకు ఆహ్వానం**

**సానుకూలంగా స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



*ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :*

టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) జిల్లా 3వ మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరుకావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రతినిధుల బృందం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఆహ్వానించారు. ఈ నెల 18న ఖమ్మం సమీపంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఉదయం 10:30గంటలకు జరిగే ఉమ్మడి ఖమ్మం జిల్లాల మహాసభలకు ఆహ్వానించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల నుండి పెద్దఎత్తున 10నియోజకవర్గాల నుండి వేలాదిగా జర్నలిస్టులు తరలివస్తున్నారని, కనీవిని ఎరుగని రీతిలో సభలు నిర్వహిస్తున్నామని మంత్రికి జర్నలిస్టుల ప్రతినిధుల బృందం వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర అద్యక్షులు సాగర్, యూనియన్ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరౌతున్నట్లు తెలిపారు. ఈ సభలను వియవంతం చేసేందుకు జర్నలిస్టులు సకాలంలో తరలిరావాలిన జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపునిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీయుడబ్లుజె జిల్లా ఉపాధ్యక్షులు వన్నెబోయిన సాంబశివరావు, చిర్రా రవి, ప్రశాంత్‌రెడ్డి,రామకృష్ణ, ఖమ్మం కొరకొప్పుల రాంబాబు, నగర అద్యక్షులు బాలబత్తుల రాఘవ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష, అశోక్, రాజు, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలి

**అధికారుల ఆదేశించిన జిల్లా కలెక్టర్**



*ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :*

ప్రజావాణిలో సమర్పించిన ధరఖాస్తులకు ప్రాముఖ్యతనిచ్చి, పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో అర్జీదారులను నుండి కలెక్టర్ ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏన్కూరు మండలం రంగాపురంకు చెందిన మాడు కృష్ణ, పోడు భూమి సర్వే కొరకు ధరఖాస్తు చేయగా, జిల్లా అటవీ అధికారిని పరిశీలకై కలెక్టర్ ఆదేశించారు. పిరిపురం గ్రామం మధిర మండలం నుండి గంగవరపు రత్నమ్మ, తనకు ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా డీఆర్డీవోకు తగు చర్యలకై కలెక్టర్ అధేశించారు. అనంతరం అధికారులతో పెండింగ్ గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వెంట వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కళ్యాణలక్ష్మీ పెండింగ్ ధరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పెండింగ్ ధరఖాస్తులపై చర్యలు చేపట్టాలని వారంలోగా పెండింగ్ ధరఖాస్తులు పరిష్కరించాలని అన్నారు. బీసీ, ఎస్సీ, మైనార్టీ తదితర సంక్షేమ శాఖాధికారులు ధరఖాస్తుల పరిష్కారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇట్టి గ్రీవెన్స్ డేలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, జడ్పీ సీఈవో వివి అప్పారావు, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తధితరులు పాల్గొన్నారు.

# దళితబంధు యూనిట్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



*ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :*

దళితబంధు పథకం ద్వారా మంజూరైన డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్‌పై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దళితబంధు పథకం క్రింద 573 డెయిరీ యూనిట్లను మంజూరు చేసినట్లు, ఇందులో 100యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి అయినట్లు తెలిపారు. పశువుల్లో లంపి స్కిన్ వ్యాధి కారణంగా పశువుల రవాణాపై నిషేధం విధించడంతో డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్ ఆలస్యమైనట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం నిషేదం తొలగించడంతో యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు ముమ్మరం చేయాలన్నారు. 126మంది లబ్దిదారులకు పశు వైద్యులతో ఇప్పటికే హర్యానా , గుజరాత్‌లలో గేదెల సేకరణకు వెళ్లినట్లు, సేకరణ అనంతరం తిరుగు ప్రయాణంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంకనూ 132మంది లబ్దిదారుల అంగీకారం ఉన్నట్లు, వీరిని సేకరణకై పశు వైద్యులను హోర్వనా, ఇద్దరిని గుజరాత్‌కు లబ్దిదారులతో పంపినట్లు మరో ఇద్దరు పశు వైద్యులను పంపుతున్నట్లు ఆయన తెలిపారు. పశువుల ఎంపికలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. సేకరించిన గేదెలు పాల ఉత్పత్తి విషయమై పశు వైద్యులు నివేదిక ఇవ్వాలన్నారు. యూనిట్లు సేకరణ అనంతరం గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, లబ్దిదారులకు నిర్వహణపై అవగాహనతో పాటు, పాలు పీతకటంపై శిక్షణ, సంరక్షణకై చర్యలు చేపట్లాలన్నారు. ప్రత్యేక అధికారులు సేకరణకు వెళ్ళిన లబ్దిఆరులతో సేకరణ సమస్యల గురించి అడిగి తెలుసుకోవాలని, వారితో టచ్‌లో ఉండాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఎస్పీ కార్పొరేషన్ ఇడి శ్రీనివాసరావు, జడ్పీసీఈవో అప్పారావు, పశుసంవర్ధక శాఖ ఏడి డా॥ భాను, ప్రత్యేక అదికారులు తదితరులు పాల్గొన్నారు.






# మన ఊరు మనబడిలో గుర్తించిన అంశాలపై ప్రత్యేక అధికారులు నివేదికలు అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



మన ఊరు మనబడిలో గుర్తించిన అంశాలపై ప్రత్యేక అధికారులు నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ్ర మందిరంలో మన ఊరు మనబడి పనుల ప్రగతి, రెండు పడక గదుల ఇళ్లు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై సమీక్షించారు. శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు మన ఊరు మన బడి పనుల ప్రగతిని పర్యవేక్షణ చేసి నివేదికలు అందజేయాలని, పనుల ప్రగతిని మండల ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, మంచినీటి డైనింగ్ హాల్స్, ప్రహరీ నిర్మాణం, మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన గదుల నిర్మాణం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలు మరమ్మతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీవో మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలంలో కణితిరాజు, సీత దంపతుల మూడు సంవత్సరాల కుమార్తె రక్తహీనతతో బాధపడుతుంది. దీంతో గ్రామీణ వైద్యుడు పుప్పాల మురళి ప్రాథమిక వైద్యం అందించి తన సొంత డబ్బులతో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి వైద్యం అందించారు. ఈ విషయం తెలుసుకున్న మీ కోసం మేమున్నాం సహాయక సమితి అధ్యక్షుడు లయన్ నీలి ప్రకాష్ గ్రామీణ వైద్యుడు పుప్పాల మురళిని అభినందిస్తూ చిన్నారికి పండ్లు అందజేసి, ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, కవ్వాల రాము, దొడ్డి సూరిబాబు, ధనుకొండ చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలి

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

ప్రజావాణిలో సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు చేసిన ధరఖాస్తులపై పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వెంటనే వాటిని అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ ధరఖాస్తులను అధికారులు వెంటనే పరిస్కరించాలని కోరారు. అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## ఈపీ ఆపరేటర్ల హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12:




సింగరేణి వ్యాప్తంగా ఈపీ ఆపరేటర్ల స్పెషల్ గ్రేడ్ పదోన్నతులు ఖాళీల భర్తీకి సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్లు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆపరేటర్ల నాయకులు ఎస్డీ నాసర్ పాషా మాట్లాడుతూ 5 సంవత్సరాలుగా స్పెషల్ గ్రేడ్ ఖాళీలు భర్తీ చేయడం లేదని, సూటబుల్ జాబ్ సమస్య కూడా పరిష్కరించాలని ఆపరేటర్లు చేస్తున్న ఆందోళన ఫలించిందన్నారు. ఈపీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12:



మణుగూరు మున్సిపాలిటీలో క్లీన్ మణుగూరు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్యం పనులు మణుగూరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, తాతా రమణ, కుమారస్వామి, బొశెట్టి రవిప్రసాద్, పద్దం శ్రీనివాస్, గుర్రం సృజన్, బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

అశ్వాపురం, ప్రభాతవార్త, డిసెంబర్12:



ముస్లీం మైనార్టీల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సోమవారం సారపాకకు చెందిన ఫరూక్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్‌పాషా, మండల అధ్యక్షులు షేక్ సత్తార్, ఉపాధ్యక్షులు షేక్ అంజాద్ పాషా, జాయింట్ సెక్రటరీ అఫ్రోజ్, కోశాధికారి నాగుల్‌మీరా, షేక్ అబ్దుల్ బారీ, పండు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం మండలంలోని రేగళ్ల గ్రామంలో పినపాక మాజీ శాసనసభ్యుల పాయం వెంకటేశ్వర్లు సోమవారం పర్యటించారు,ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాడిష లక్షినారయణ, యర్ర సురేష్,జలగం కృష్ణ,పూనెం శంకరయ్య,గొగ్గలి రవి, పాల్గొన్నారు.

# కుల వృత్తులకు పూర్వ వైభవం

**-అశ్వాపురం మండలం యాదవ సంఘం సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12:



అంతరించిపోతున్న కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వాపురం మండలం యాదవ సంఘం ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యాదవ సంఘం కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.1 కోటి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని యాదవ సంఘం ప్రతినిధులు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మల సంఘాలకు అనేక రకాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్, మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రయాణం రేగాతోనే కొనసాగుతుంది

**-బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు భవాని శంకర్**

పినపాక ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత రేగా కాంతారావుతోనే తన ప్రయాణం సాగుతుందని బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొలేటి భవాని శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాల నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో ముందు ఉంచిన తుమ్మల నాగేశ్వరావు తన రాజకీయ గురువు అని ఇప్పటికీ ఆయన సలహా సూచనల మేరకే ప్రభుత్వ విఫ్ రేగాతో ప్రయాణం చేయడం జరుగుతుందని అన్నారు. తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా జిల్లాలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి తుమ్మల నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారని, అదేవిధంగా తుమ్మల లాగా రేగా కాంతారావు కృషి చేస్తున్నారని అన్నారు. మాజీమంత్రి తుమ్మలకు తనకు ఉన్న రాజకీయ సంబంధాలతో అప్పటి బూర్గం పహాడ్ నియోజకవర్గం నేటి పిన పాక నియోజక వర్గంలో గుండాల, ఆళ్లపల్లి లాంటి పూర్తి ఏజెన్సీలో మండలాల్లో సైతం ఎన్నో రహదారులు, మరెన్నో బ్రిడ్జిల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్య క్రమాలు పూర్తి చేశామని గుర్తు చేశారు. జిల్లాలో తనకు ఉన్న సుదీర్ఘ రాజ కీయ పరిచయాలలో భాగంగా ఇతర రాజకీయ పార్టీ నాయకులు తనకు పార్టీ మారమని కోరడం సర్వ సాధారణమని అన్నారు. తాను పార్టీ మారుతామని వస్తున్న సోషల్ మీడియా వార్త కథనాలు పూర్తిగా అవాస్తవమని ప్రజలు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అనుచరులు, అభిమానులు గమనించాలని కోరారు. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు అధిష్టానం వద్ద తనకున్న మార్కుతో ప్రత్యేక నిధులు సైతం మంజూరు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విఫ్ రేగా పార్టీల తనకు సముచిత స్థానం ఇస్తున్నారని, తన ప్రాణం ఉన్నంతవరకు రాజకీయ జీవితం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పినపాక నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావుతో కొనసాగుతుందని తెలియజేశారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రధం చేయండి

కరకగూడెం,ప్రభాతవార్త:



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈనె 29 నుంచి 31 వరకు ఖమ్మం నగరంలో జరుగనున్నాయని ఈ మహాసభలను విజవతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కొమరం కాంతారావు పిలుపునిచ్చారు.ఈ మహాసభలలో మొదటి రోజు బహిరంగ సభ జరగనుందని ఈ భహిరంగ సభకు ముఖ్య అతిధిగా కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరై విజయన్ పాల్గొని ప్రసంగించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ బహిరంగ సభకు రైతులు,కార్మికులు,ప్రజలు మేధావులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్ప సత్యం,అరెం కృష్ణమూర్తి, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గౌతమి స్ఫూర్తి పౌండేషన్ ఆధ్వర్యంలో సీపీయూలు అందజేత

అశ్వాపురం, ప్రభాతవార్త, డిసెంబర్12:

అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గౌతమి స్ఫూర్తి పౌండేషన్ సభ్యులు సోమయ్య ఆధ్వర్యంలో రూ.60 వేలు విలువ గల 6 సీపీయూలను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యప్రకాష్, పౌండేషన్ సభ్యులు నగేష్, రాము, వర్మ, కళాశాల హిస్టరీ లెక్చరర్ సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# పూజారులు లేని ఆలయంలో...పూజలెలా స్వామి..!

-ప్రముఖ హరిహర క్షేత్ర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్పల ఆగ్రహం -దేవాదాయ శాఖ నిర్లక్ష్యంతో ఆలయంలో పూజలు, నైవేద్యాలు కరువు -హరిహర క్షేత్రంలోని సాయిబాబా, అయ్యప్ప, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో పూజారులే లేరట.. -దేవాదాయ నిర్లక్ష్యంతో ఆలయం ప్రతిష్టను కోల్పోతుందంటున్న భక్తులు -పూజారుల నియామకం, వసతుల కల్పనకై అయ్యప్పలు ధర్నా, నిరసనలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

మా కష్టాలు కడతేర్చాలంటూ నిత్యం ఆలయానికి వెళ్లి పూజిస్తారు భక్తులు... అందులోను అయ్యప్ప దీక్ష చేభూని కఠోర నిష్టా, నియమాలతో అయ్యప్పస్వామిని పూజించే భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ఆ అయ్యప్ప స్వామిని పూజించుకునేందుకు నిత్యం ఆలయానికి రావాల్సిందే..అలాంటిది ఆ భగవంతునికి అలంకారం చేసి, ప్రత్యేక పూజలను, హారతులను, నైవేద్యం పెట్టే పూజరులే లేని పక్షంలో అయ్యప్ప దర్శన భాగ్యం భక్తులకు ఎలా లభిస్తుంది ఏమని పూజిస్తారు. హరిహర క్షేత్రంలో కేవలం అయ్యప్పస్వామియే కాదు శివాలయం, సాయిబాబా ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, వేంకటేశ్వరుడు, గణపతి ఇలా అన్ని దేవుళ్ల కొలువుదీరన హరిహర క్షేత్రం నాటు పూజలతో కలకల లాడితే నేడు ఆ గుడికాస్త దేవాదాయ శాఖ ఆధీనంలోకి వెళ్లినప్పటి నుంచి నిత్యం పూజలు, పూజలు, అర్చనలు చేసే అయ్యగార్లు కరువయ్యారు. అంతే కాక ఆలయంలో అన్నప్రసాదాలు, అన్నదార కార్యక్రమలను నిర్వహించేందుకు తాగునీటి సరఫరా సైతం సరిగా లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారంటూ అయ్యప్పలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడికి వచ్చే ఆదాయం మాత్రమే చూసే దేవాదాయ శాఖ అధికారులు భక్తులకు అందించే సౌకర్యాలపై ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ అయ్యప్పలు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ



భక్తులకై కనీసం పూజారులను నియమించేందుకు ఏ మాత్రం శ్రద్ద వహించక పోవడం శోచనీయమన్నారు. అయ్యప్ప మాలధారణ సమయంలో అయ్యప్ప దేవాలయంలో పూజరి లేని సమయంలో ఆలయ ఛైర్మెన్ కొప్పురావూరి భాస్కర్‌రావు స్వయంగా అయ్యగారిని తీసుకొచ్చి మాలధారణలు, ప్రత్యేక పూజలను తన స్వంత ఖర్చుతో చేయిస్తున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలులేకపోలేవు. నిత్యం వేలాదిగా వచ్చే అయ్యప్పమాలధారులు, భక్తుల సౌకర్యాలపై పట్టింపులేని తనంగా ఆ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని వెంటనే ఆలయంలో పూజారుల నియమకం, సమస్యల పరిష్కారానికై వెంటనే చర్యలు తీసుకోవాలని అయ్యప్ప మాలధారులు డిమాండ్ చేస్తున్నారు. తమగోడును తీర్చమనే వేడుకునేందుకు వచ్చే తామే భగవంతుడికి పూజలు చేసే పూజారుల నియామకం కోసం ఇలా నిరసన వ్యక్తం చేసే పరిస్థితి వస్తుందని ఊహించలేదని ఈ పరిస్తితిపై ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు ఆలోచించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఆ శాఖ అధికారులు స్పందిస్తారా..లేక చోద్యం చూస్తారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ట్రస్ట్ ఛైర్మన్ నియామకంపై సర్వత్రా ఉత్కంఠ..**

35 ఏళ్ల సుదీర్ఘ చరిత్రగల మహిమాన్విత శ్రీ హరిహర క్షేత్ర ఆలయంకు సంబంధించి ఇప్పటి వరకు ఆలయ ఛైర్మన్‌గా కొప్పురావూరి భాస్కర్‌రావు అన్నీ తానై నిర్వహిస్తూ వస్తున్నారు. ఇటీవల ఆలయం దేవాదాయ శాఖ ఆధీనంలోకి వెళ్లిన నేపథ్యంలో ఇటీవలే ఆ శాఖ శ్రీ హరిహర క్షేత్రం ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ పదవికై దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ట్రస్ట్ ఛైర్మన్‌గా కొనసాగుతున్న కొప్పురావూరి భాస్కర్‌రావు రేసులో ఉన్నప్పటికీ మరికొందరు ఆ పదవికై పోటీ పడుతున్నట్లు ఆ పేర్లు సైతం బయట పుకార్లు శికార్లవుతున్నాయి. ఈ ఆలయ ట్రస్ట్ ఛైర్మన్‌కు సంబంధించి ఎమ్మెల్యేదే తుది నిర్ణయమన్న వార్తల నేపథ్యంలో కొంత మంది ఇప్పటికే ట్రస్ట్ ఛైర్మన్ పదవికి తమ పేర్లను సిఫారసు చేయాల్సిందిగా ప్రదక్షిణలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే జేకే కాలనీలోనే ఉన్న మరో ఆలయంనకు సంబందించిన ప్రధాన అర్చకులు సైతం, తెరాసకు చెందిన మరో వ్యక్తి భరిలో ఉన్నట్లు వార్తలు దానావంలా వ్యాపిస్తున్నాయి. ఐతే ఇరు దేవాలయాలకు సంబంధించి పోటీలో ఉన్న వారి విషయంలో కాస్త ఆలోచించి ఆలయ నియమ నిష్టలను పాటిస్తూ ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించకుండా, స్వలాభం కోసం కాకుండా భక్తుల మనోభావాలకు అనుగునంగా ఆలయాభివృద్ధికి పాటుపడే, స్వలాభాన్ని ఆశించకుండా భగవంతుడి సేవకు కంకణ బద్దులై సేవచేసే వారికే ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ పదవిని ఇవ్వాలని గురుస్వాములు, అయ్యప్ప భక్తులు, భక్త జనులు పేర్కొంటున్నారు.

## నేడు, రేపు ఇల్లెందులో నిరుద్యోగులకు అవగాహన సదస్సు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో ఈనెల 13, 14 తేదీల్లో నేషనల్ సెమినార్ కం వర్క్‌షాప్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అండ్ ఉమెన్ త్రూ ఇంటర్ప్రెనర్షిప్ ప్రోగ్రాం నిర్వహించనున్నారు. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే నిరుద్యోగ యవుతీ యువకుల కోసం ఎమ్మెస్‌ఎమ్మీ డెవలప్‌మెంట్ అండ ఫెసిలిటేషన్ కార్యాలయం, ఇల్లెందు ఇండస్ట్రీయల్ స్కిల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ అండ్ డీఊసీ కొత్తగూడెం వారి సహకారంతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని ఔత్సాహికులు ఇల్లెందు పట్టణం, టేకులపల్లి, గార్ల, బయ్యారం, కామేపల్లి, ఇల్లెందు మండలాల నిరుద్యోగ యువతీ, యువకులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి దళితబంధు పథకంలో ఏ యూనిట్లు ఎంచుకుంటే ప్రయోజనాత్మకంగా ఉంటుందని వివరిస్తారని తెలిపారు. అవగాహన సదస్సు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున హాజరవ్వాలని సూచించారు. మొదటి రోజు ఇల్లెందు లోని పాత బస్టాండ్ సెంటర్లోని ఐతా కాంప్లెక్స్‌లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలవరకు ఉంటుందని తెలిపారు. 14వ తేదీన నిర్వహించే కార్యాక్రమం జేకే కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఎంఎస్‌ఎంఈ అడ్వైజరీ ఛైర్మన్, అసిస్టెంట్ డైరెక్టర్లు, టీఎస్ జెన్కో హెచ్‌ఆర్, సింగరేణి హెచ్‌ఆర్, ఐటీసీ హెచ్‌ఆర్, ఎన్‌టీపీసీ హెచ్‌ఆర్, ఎన్‌ఎండీసీ హెచ్, ఎస్బీఐ అధికారులు, యూనియన్ బ్యాంకు, ఏపీజీవీబీ బ్యాంకుల అధికారులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సింగరేణి ఇల్లెందు ఏరియాలో 92వ వారం కార్యక్రమాన్ని సింగరేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నీటి వినియోగం, నీటి సంరక్షణ పద్దతులు అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీరు అనేది జీవులన్నింటికీ అత్యవసరమైనదని, నీటి సంరక్షణ అంటే నీటిని సమర్థవంతంగా ఉపయోగించడం, దానిని వృధా చేయకుండా అనవసరమైన వాడకం తగ్గించి అవసరాన్ని బట్టి వాడుకోవడం అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, ఎ.శ్రీనివాస్, బి.వీరన్న, జి.లక్ష్మినారాయణ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండు పడక గదుల ఇళ్ల సమస్యలు పరిష్కరించాలి

**కురవి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుని సొంత ఇంటి కళ నెరవేరాలనే నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ అన్నారు. పభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవటం వలన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## అయ్యప్ప నామస్మరణలు...అన్నదానాలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



ఇల్లెందు ప్రాంతంలో ఎక్కడ చూసిన అయ్యప్ప భక్తుల అయ్యప్ప నామస్మరణలతో మార్మోగిపోతుంది..అలంకార ప్రియుడు.. ఆనందచిత్తుడైన అయ్యప్పస్వామి పడిపూజలతో పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్నీ అయ్యప్పస్వామి మాలధారుల భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందనే చెప్పాలి. పట్టణంలోని ఏ బస్తీలో చూసినా అయ్యప్ప మాలధారులు నిర్వహించే పూజా కార్యక్రమాలు, పడిపూజా మహోత్సవాలతో ఆ ప్రాంతమంతా అయ్యప్పస్వామి వారి భక్తిపాటలతో ప్రజలు తన్మయత్వాన్ని పొందుతున్నారనే చెప్పొచ్చు. ఎంతో కఠోర దీక్షలతో పాటు నియమనిష్టలతో అయ్యప్పలు నిర్వహించే పడిపూజా కార్యక్రమంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను కనులారా తిలకించి అయ్యప్ప భక్తులు పరవశించి పోతున్నారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వెంకటరమణ స్వామి ఏర్పాటు చేసిన పడిపూజలో పూజారులు, గురుస్వాములు, అయ్యప్ప మాలధారులు పాల్గొని అయ్యప్ప నామస్మరణలతో అలరింప చేశారు. అదే విధంగా పలు అయ్యప్ప మాలధారులు ఏర్పాటు చేసిన బిక్షలో సైతం అయ్యప్పలు పాల్గొని స్వామివారిని పూజించి అన్నప్రసాదాలను స్వీకరించారు.

## హత్య చేయడం అమానుషం : కోనేరు చిన్ని



**టేకులపల్లి, ప్రభాతవార్త :**

ఇచ్చిన అప్పు అడిగినందుకు అతి కిరాతకంగా హతమార్చడం అమానుషమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు పంచాయతీ శాంతినగర్‌కు చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీ కుమారుడు ధరావత్ అశోక్‌కుమార్‌ను అతికిరాతకంగా హత్య చేయడాన్ని ఆయన ఖండించారు. సోమవారం బాలాజి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయమై ఇప్పటికే పోలీసులతో మాట్లాడామని, అప్పు కోసం హతమార్చడం ధారుణమని, పోలీసులు క్షుణ్ణంగా విచారణ చేసి హత్య కేసులో నింధితులందరినీ అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కూడా బాలాజి కుటుంబాన్ని పరామర్శించారని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపి, గుగులోత్ రాంచందర్‌నాయక్, హాతీరామ్, మృతుని తండ్రి, బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీలు ఉన్నారు.

## షర్మిల పాదయాత్రకు అనుమతివ్వండి

**టేకులపల్లి, ప్రభాతవార్త :**

వైఎస్‌ఆర్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహిస్తుంటే ప్రభుత్వం అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని ఆ పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య బాలాజినాయక్ అన్నారు. సోమవారం టేకులపల్లిలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర అనుమతి ఇవ్వనందుకు నిరసిస్తూ లోటస్‌పాండ్ వద్ద చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షకు మద్దతు తెలుపుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల్ని పాదయాత్ర తెలుసుకోవడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నర్సింగ్ లక్ష్మయ్య, బానోత్ బాబూరావు, భూక్య కుమార్, గుండా రవి, బోడ నాగి తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థుల ప్రతిభ



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీకళశాలకు చెందిన విద్యార్థులు జిల్లా అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రాస్ కంట్రీ చాంపియన్ షిప్ పోటీలలో ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ పోలారపు పద్మ అన్నారు. 2కెమ్ విభాగంలో టి.అంజలీ ద్వితీయ, 8కెమ్ విభాగంగా ఎం.రాజేశ్, 8కెమ్ విభాగంలో పి.కౌశిక్ తృతీయ స్థానాలను సాధించారని తెలిపారు. విజయవం సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో, సేవా కార్యక్రమాల్లో సైతం రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థులో భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకువచ్చ విధంగా కృషి చేయాలన్నారు. అంతే కాకుండా ఈ నెల 18వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల ఎన్‌టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో తమ విద్యార్థులు పాల్గొంటారని ఆ పోటీల్లో సైతం విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గేమ్స్, స్పోర్ట్స్ కన్వీనర్ చేకూరి రమేశ్, వైస్‌ప్రిన్సిపల్ బిందుశ్రీ, కిరణ్‌కుమార్, శేఖర్, రాజు విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# ఆశ్రమ వర్కర్ల సమస్యలు పరిష్కరించరా?



**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**

ఐటిడిఏ భద్రాచలం పరిదిలో ఉన్న ఆశ్రమ హాస్టల్స్, వసతి గృహాలలో పనిచేస్తున్న దినసరి వర్కర్ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరసన కార్యక్రమం నేటికి 45 రోజులు కావొచ్చినా, వారి సమస్యలపై ప్రభుత్వాలు గానీ లేదా, అధికారులు గానీ స్పందించరా...?వారి సమస్యలను పట్టించుకోరా...? అంటూ ఆదివాసీ జెఏసీ నాయకులు ధ్వజమెత్తారు. మండలంలో స్థానిక ఎటిడివో కార్యాలయం వద్ద దినసరి వర్కర్లు చేస్తున్న నిరసనకు ఆదివాసీ జెఏసి సోమవారం మద్దతు ప్రకటించింది. దివాసీ అధ్యక్షుడు బండారు సూర్యనా రాయణ మాట్లాడుతూ న్యాయమైన వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొద్దునిద్రపో తుందా..? అని ప్రశ్నించారు. గత 45 రోజులుగా ఏ పనిచేసుకోకుండా నిరసన ఎందకు చేస్తున్నారో కనీసం అధికారులు ఆరా తీసే ప్రయత్నం కూడా చేయలేదంటే ఎంతటి నిర్లక్ష్యమో ప్రత్యక్షంగా కనిపిస్తుందన్నారు. లేనిపోని గొంతెమ్మ కోరికలతో నిరసన చేపడితే తప్పుగానీ, కష్టం చేసిన జీతాలు సక్రమంగా చెలిన్లంచమంటే తప్పు ఎలా అవుతుందన్నారు. పని చేసిన వారికి జీతాలు చెల్లించమని అడగటం తప్పా అన్నారు. ఆదివాసీ వర్కర్లు చేసిన పనికి జీతాలు చెలిన్లంచాలి, ఆరోగ్య భీమా కల్పించాలి, రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలి, పే స్కేల్ ద్వారా పిఆర్సి అందించి తక్షణమే వర్కర్లను ఆదుకోవాలని లేని పక్షంలో భారీగా ఉద్యమించడానికి జెఏసి మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా యంఆర్పియస్ కార్యదర్శి తిరువీదుల జేమ్స్, రాష్ట్ర ఏవియస్పి కార్యదర్శి కొర్సా వెంకటేష్, మండల నాయకులు గడ్డం వెంకట్, తదితరులు మద్దతు ఇచ్చారు.

**ఆశ్రమాలలో నజరానాలు**

దినసరి వర్కర్లకు మద్దతు తెలపకుండా, వారి ఉద్యమానికి చేయూతనివ్వకుండా ఉన్న కొందరికి కొన్ని ఆశ్రమ పాఠశాలల్లో గుట్టు.ప్పుడు కాకుండా నజరానాలు అందజేస్తున్నారని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు. రుచిలేని వంటలను తింటూ తమ పిల్లలు అనారోగ్యానికి గురయ్యేప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. అడిగిన వాడికి అడిగినంత, కొన్ని ప్రసార మాధ్యమాలు, పత్రికలలో వార్తా కధనాలు రాయకుండా ఉండేందుకు కూడా కొన్ని ఆశ్రమాల్లో నజరానాలు చెల్లిస్తున్నారని, అందుకే ఇన్ని రోజులవుతున్నగానీ ఆశ్రమాలలో వంటలు ఎలా సాగుతున్నాయో ఒక్క కథనం గానీ, ప్రసార సాధనాలలో గానీ పబ్లిష్ కాలేదంటే అర్థం ఏమై ఉంటుందని కొన్ని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి విద్యార్థులకు, దినసరి వర్కర్లకు సత్వరమే న్యాయం జరిగేలా పాత్రికేయులు ప్రముఖ పాత్ర పోషించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలనేతలు కోరుతున్నారు.

## మట్టిదందాలో ఆగని జెసిబి ల జోరు



**దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :**

దొరికినంత దోచుకో...అందినకాడికి దండుకో... అన్న చందంగా అర్ధరాత్రి సమయంలో జెసిబి లు మండలంలో హోరెత్తిస్తున్నాయి. అక్రమంగా మట్టిని తరలించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ అధికారులకు నజరానాలు భారీగానే ముట్టజెప్పుతున్నయన్నా వార్తలు వినడానికే విసుగు వచ్చేలా ప్రతిరోజు చర్చలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నాగానీ పట్టించుకోవాల్సిన అధికారులు మాత్రం సినిమా చూస్తున్నారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఒక్కచోట కూడా జెసిబిల పై దాడులు చేసి కేసులు చేసేంది లేదు. ఇదే విషయం పై ఓ ఇంటి యజమానికి మట్టి అవసరమై జెసిబి యజమానిని అడిగితే ఒక్కటే సమధానం ఇచ్చారట 'తగ్గేదేలే' అని. అంటే ఎవరు నన్ను అడ్డుకునేది అనేగా అర్థం. దీని బట్టి చూస్తే మట్టి దందా ఏ స్థాయిలో జరిగితే అంతటి ధీమా వ్యక్తం చేస్తారో అర్థం చేసుకోవచ్చునంటూ ఇంటి యజమాని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. పట్టించుకోవాల్సిన అధికారులు ఒక్కసారి నడుంబిగించి తన సత్తా చూపితే ఆక్రమార్కులు ఈ విధమైన పోకడలకు చెక్‌పెట్టి, ప్రభుత్వ భూములను రక్షించుకోవచ్చుకధా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆరోజు కోసం ఎదురుచూడాల్సిందే మరి.

## నాగులగుంపులో సెమీక్రిస్మస్ వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

మండలంలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నాగులగుంపులో గల సియోను ప్రార్థనామందిరంలో సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినం పురష్కరించుకొని ప్రార్థనా మందిరాన్ని రంగులతో సుందరంగా అలంకరించారు. ముందస్తుగా నిర్వహించిన సెమీక్రిస్ మస్ వేడుకల్లో పండువారిగూడెం, నాగులగుంపు, దిబ్బగూడెం, రామన్నగూడెం, అల్లిగూడెం గ్రామాలకు చెందిన సంఘస్థులు పాల్గొన్నారు. మందిరంలో కొవ్వొత్తుల వెలుగులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు సున్నం సియోను కుమార్, ప్రకాష్‌రావు, సిహెచ్ ప్రభాకర్‌రావు, నెహ్రూ, చంద్రం రాజు, దేవదాస్, జాన్ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 21న జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలి



**దమ్మపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు పిలుపు మేరకు ఈనెల 21న ఖమ్మంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర పిలుపు నిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో ఖమ్మంలో జరిగే సమావేశంపై చర్చించారు. గ్రామ స్థాయి నుండి టిడిపి అభిమానులు, కార్యకర్తల సమీకరణపై చేపట్టాల్సిన కార్యక్రమాలపైమాట్లాడారు. ఈకార్యక్రమంలోదేశంనాయకులు పాల్గొన్నారు.

## దొడ్డికొమురయ్య విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని శిక్షించాలి



**లింగాలఘణపురం, డిసెంబరు12 ప్రభాతవార్త :**

దొడ్డికొమురయ్య విగ్రహం ధ్వంసం చేసినవారిని శిక్షించాలని కేవైసీఎస్ రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ డిమాండ్‌చేశారు. లింగాలఘణపురం మండలకేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధపోరాట తొలి అమరుడు దొడ్డికొమురయ్య విగ్రహం ధ్వంసమైన విషయాన్ని తెలుసుకున్న కురుమ నాయకులు సోమవారం దొడ్డికొమురయ్య విగ్రహాన్ని లింగాలఘణపురం కురుమ సంఘం కులస్తులతోకలిసి పరిశీలించారు. కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి సమీ సత్యనారాయణ మాట్లాడుతూ కొమురయ్య విగ్రహం చేతి ధ్వంసంను రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. విస్నూర్‌దొరల ఘడీలను బద్దలుకొట్టిన తొలి అమ రుడు దొడ్డికొమురయ్య విగ్రహం ధ్వంసం ఎవరైనా అపరిచితులు కావాలనే ధ్వంసంచేస్తే మాత్రం కురుమలు చూస్తూ ఊరుకోరని హెచ్చరిం చారు. ఇప్పుడిప్పుడే కురుమలు రాజకీయంగా వృద్ధిలోకి వస్తున్నారని, వారిని అణగదొక్కే ప్రయత్నం చేస్తే కురుమల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలన్నారు. కర్రె కృష్ణ, కులపెద్దకేమిడి నర్సయ్య, ~వ్వల మల్లయ్య, కర్రె వీరస్వామి, బండ్రు సిద్దయ్య, మేకల ఐల మల్లయ్య, బండ ఐలమల్లయ్య, బండ వీరస్వామి, బాల్దె శ్రీను పాల్గొన్నారు.

## అశ్వారావుపేట




## 15న పాఠశాలలో శతాధిక కవి పరిచయం

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 15న పాఠశాల విద్యార్థులచే శతాధిక కవి పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఇఓ కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సత్యసాయి కల్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రాచీన యుగం నుండి ఆదునిక యుగం వరకూ గల శతాధిక కవులను విద్యార్థలు పరిచయం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులు హాజరు కానున్నారని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను సకాలంలో తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ సమన్వయ కర్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, మహబూబ్, రమేష్, రామారావు, రాజు, సోమరాజు, మల్లేష్, జ్యోతి, హనుమంతు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సంక్షేమమే టిజెఎఫ్ లక్ష్యం



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

పాత్రికేయుల సంక్షేమమే టియుడబ్ల్యూజె(టిజెఎఫ్) యూనియన్ లక్ష్యమని సంఘ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం అశ్వారావుపేటలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా ప్రెస్‌అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ విశేషమైన సేవలందిస్తున్నారని అన్నారు. ఈనెల 18న నిర్వహించతలపెట్టిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొన్నారు.

## పోషకాహారలోపాన్ని అధికమించేందుకే బాలామృతం ప్లస్ ప్యాకెట్‌లు:సిడిపిఓ



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

చిన్న పిల్లల్లో వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలను గుర్తించి వారిలో పోషకాహార లోపంను అధికమించేందుకే బాలామృతం ప్లస్ ప్యాకెట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ఐసిడిఎస్ సిడిపిఓ రోజారాణి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రాజెక్టు కార్యాలయం వద్ద పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి చేతుల మీదుగా బాలామృతం ప్లస్ ప్యాకెట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని కొత్తూరు అంగన్‌వాడీ టీచర్ ఎస్‌కె సర్దార్‌బీ గ్రూప్2 సూపర్‌వైజర్‌గా పదోన్నతి పొందిన నేపధ్యంలో ఆమెను సమావేశంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ మహబూబ్ అలీ, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, సౌజన్య, పద్మావతి, వరలక్ష్మి, స్వరాజ్యం, పోషణ అభియాన్ కోఆర్డినేటర్‌సుజాత,అంగన్‌వాడీటీచర్‌లు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

**దమ్మపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నటులన ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన మద్యాహ్నం 2గంటలకు సమావేశం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

# ఇష్టంతో చదవండి..లక్ష్యం సాధించండి

కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 12

నిరంతరం విద్యను క్రమపద్ధతిలో కొనసాగిస్తూ శ్రమచేస్తే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని శ్రమయేవ జయతేనని విజ్ఞాన్ విధ్యా సంస్థల అధినేత కరస్పా ండెంట్ తాతా శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లిలోగల విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రెషర్స్‌డే నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా కాలేజికి వస్తూ బోధించిన అంశాలను అవగాహన చేసుకోవడంతోపాటు తమకున్న సందేహాలను విద్యార్ధులు నివృత్తి చేసుకోవాలన్నారు ప్రధానంగా విద్యార్ధులు




ఇష్టంతో చదివితే అత్యున్నత స్తానాలను పొందవచ్చని చెప్పారు నేడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కనీసం 16 గంటలకు పైగా శ్రమిస్తే ఉన్నత ఉద్యోగాలను పొందవచ్చన్నారు. నేడు రాష్ట్రప్రభుత్వం ఉద్యోగాలకు సంబందించి వెలువరిస్తున్న ప్రకటనలలో ప్రతిఒక్కరు తమకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ విద్యార్ధులు జూనియర్లకు ప్రెషర్స్ డే తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్ధులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార ్యక్రమంలో ప్రిన్సిపాల్ చీమలదారి ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయసిబ్బంది ధర్మారావు, నరేష్,నాగేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాసరావు, బందర్‌రావు, గౌతమి, సుదారాణి, మాధవి, మహేష్ పాల్గొన్నారు.

# వైరా-మధిర రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

వైరా,డిశెంబర్12,ప్రభాతవార్త:

వైరా నుంచి మధిర జగ్గయ్యపేట వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డు పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలతో ప్రయాణీకులు, వాహనాలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోకపోవడానికి నిరసనగా సిపిఎం వైరా పట్టణ కమిటీ, రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం వైరా-సోమవరం గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. సిపిఎం శ్రేణులు చేపట్టిన ఆందోళనకు ప్రజలు మద్దతు ప్రకటించి మహా రాస్తారోకో




నిర్వహించారు. ఈ నెల20వ తేదీలోపు రోడ్డుకు మరమ్మత్తుల పనులు ప్రారంభించకపోతే ప్రజలు సమీకరించి పాలడుగు గ్రామం నుంచి వైరా వరకు ప్రజలను సమీకరించి పాదయాత్ర చేపడతామని భూక్యా వీరభద్రం తెలిపారు. ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఆర్‌అండ్‌బి జిల్లా అధికారి లక్ష్మణ్, వైరా ఏఈ ప్రవీణ్‌లు వెంటనే నాయకులకు ఫోన్ చేసి మాట్లాడుతూ వైరా-మధిర ఆర్‌అండ్‌బి రోడ్డు మరమ్మత్తుల కోసం ఆన్‌లైన్ టెండర్ పూర్తయిందని, ఈ నెల15వ తేదీలోపు పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు బోడపట్ల రవీందర్, బాజోజు రమణ, పారుపల్లి కృష్ణారావు, గుడిమెట్ల రజిత, తోట కృష్ణవేణి, కొంగర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 14న జరిగే ప్రజాధర్నాను జయప్రదం చేయాలి

వైరా,డిశెంబర్12,ప్రభాతవార్త:




ఈ నెల14న జరిగే వైరా మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ జిల్లా పార్టీ పిలుపు మేరకు జరిగే ప్రజాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గోపాలరావు అన్నారు. సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, ధరణి సమస్యలు, రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో రైతులకు లక్ష రూపాయలలోపు రుణమాఫి చేస్తానని మాయమాటలు చెప్పిన ప్రభుత్వం వెంటనే రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గారపాటి అశోక్, రమాదేవి, కృష్ణ పాల్గొన్నారు.

## భట్టీని కలిసిన సత్యనారాయణ

వైరా,డిశెంబర్12,ప్రభాతవార్త:



వైరాకు చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకులు నూతి సత్యనారాయణ టిపిసిసి కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తర్వాత సోమవారం మల్లు భట్టీవిక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రేస్ పార్టీలో చురుకైన నాయకత్వ లక్షణాలతో సేవలందించిన సత్యనారాయణ సేవలను పార్టీ అభివృద్ధి కోసం మరింత ఉపయోగించుకునే విధంగా ఆయనకు పదవి కట్టబెట్టడం జరిగిందని కాంగ్రేస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణను మల్లు భభట్టీవిక్రమార్క అభినందిస్తూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు.

## బీపీ, షుగర్ పేషెంట్లకు మెడికల్ కిట్లు, దుప్పట్లు పంపిణీ



సత్తుపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో షుగర్, బీపీ వంటి వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు ప్రభుత్వం నాన్ కమినబుల్ డిసీజస్ కింద కిట్లను మరియు నారాయణపురం గ్రామస్థుల సహకారంతో ఫాస్టర్లకు దుస్తులు, చలి తీవ్రంగా ఉన్నందున పేదలకు దుప్పట్లను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. నారాయణపురం గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి సమాజంలో సేవ చేస్తున్నటువంటి ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లకు కూడా దుప్పట్లు అందజేయడం జరిగింది. అదే విధంగా నవచైతన్య స్వచ్ఛంధ సంస్థ వారు నారాయణ పురం దాతలు మందుకు వచ్చి చలి తీవ్రంగా ఉన్న దృష్ట్యా పేదలకు దుప్పట్లు అందజేయాల్సిందిగా దాతలు అందించినటువంటి ఈ దుప్పట్లను స్వచ్ఛంద సంస్థ బాధ్యులైన నర్సింహరెడ్డి, కిరణ్‌కు ఎమ్మెల్యే సండ్ర అందజేయడం జరిగింది. అలాగే నారాయణపురం గ్రామంలో షిర్డీ సంస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రి భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే వీరయ్య పరిశీలించారు.

# శిథిలావస్తకు చేరిన ఆకేరు వాగు డ్యాం

మహబూబాబాద్, ప్రభాతవార్త:

ఆకేరువాగు సమస్యను పరిష్కరించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కె. శశాంకకు గ్రామస్తులు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వినతి పత్రం అందచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1964 సం॥లో ఆకేరు వాగుకు శంఖుస్థాపన జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆనకట్టకు ఎలాంటి పునర్నిర్మాణం జరగలేదు. 1964 సం॥లో నిర్మించిన గేట్లతోనే ఇప్పటివరకు కొనసాగుతు న్నాయి. ఆ గేట్లు తుప్పు పట్టి శిధిలావస్థకు చేరుకున్నాయి. అయితే ఈ మధ్య కాలంలో నర్సింహులపేట, నెల్లికు దురు మండలం కొమ్ములవంచ, మదనతుర్తి, బ్రాహ్మణ కొత్తపల్లి శివారులో ఉన్న ఇసుక కోసం ఈ డ్యాంకు అమర్చిన గేట్లను గుర్తు తెలియని వ్యక్తులు పగుల గొట్టడం వలన ఆ డ్యాంలో నీళ్లు లేకుండా చేయడం వలన ఆకేరు వాగు పరివాహక ప్రాంతం రైతులు పంటలకు నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. దళారులు రాత్రి, పగలు తేడా లేకుండా తొర్రూరు, దంతాలపల్లి, మహబూబాబాద్‌కు తరలిస్తూ అక్కడ ఉన్న రైతుల పొలాల కింద మొత్తం సొరంగం కొడుతూ ఇసుకతో వ్యాపారం చేస్తున్న దళారులు అడ్డు వచ్చిన రైతులపై ట్రాక్టర్ డ్రైవర్లు, వారి యొక్క లేబర్లను ఉసిగొల్పి దాడులు చేస్తున్నారన్నారు.




## ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైను

కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 12



మాదారం పేరుపల్లి నుండి విద్యుత్ సరఫరా చేసే ప్రధాన విద్యుత్‌లైను ప్రమాదకరంగా మారింది. గత కొన్నేళ్ల క్రితం విద్యుత్ సరపరాకు వేసిన విద్యుత్ లైను పంట పొలాల్లో స్తంబాలు ఒరిగిపోయి నేడు ప్రమాదకరంగా మారింది. ఈ లైను ద్వారానే మాదారం పరిసరాలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. ప్రదానంగా రైతులు సాగు చేస్తున్న క్రమంలో ఏ మాత్రం ట్రాక్టర్ వంటివి తగిలినా విద్యుత్ స్థంబాలు పడిపోయి ప్రమాదం సంభవించే అవకాశం అధికంగా ఉన్నాయి. దీనికి సంబందించి పలుమార్లు రైతులు విద్యుత్‌శాఖకు విన్నవించుకున్నా పట్టించుకునే నాధుడే కరవయ్యాడు. ప్రస్తుతం వరికోతలు పూర్తికావస్తున్నా క్రమంలో విద్యుత్ అదికారులు ఒరిగిపోయిన విద్యుత్ స్తంబాలను సరిచేయడంతోపాటు ప్రమాదాలు జరగకుండా చూడాలని స్తానిక రైతులు కోరుతున్నారు.

## సాధారణ ప్రసవాలపై వైద్యసిబ్బంది దృష్టి సారించాలి



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 12

గ్రామీణ ప్రాంతాలలో వైద్యసిబ్బంది గర్భిణీలకు అవగాహన కల్పిస్తూ సాధారణ ప్రసవాలు జరిగేలా దృషి సారించాలని మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ అన్నారు. సోమవారం మాదారం వెల్‌నెస్ సెంటర్‌లో జరిగిన విహెచ్ ఎస్ఎంసి సమావేశం ఎఎన్ఎం పుష్ప అధ్యక్షతన నిర్వహంచారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా పిహెచ్‌సిలలో అధునాతన వైద్యసదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్యసిబ్బంది సేవలు మరువలేనివన్నారు. ప్రజలలో ఉన్న అపోహలు తొలగించే క్రమంలో పలు రకాల వ్యాధుల పట్ల ప్రజలు బయపడకుండా అవగాహన కల్పించాలన్నారు. అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వెల్‌నెస్‌సెంటర్లలో ప్రాధమిక పరీక్షలు చేయించుకుని మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్ప ంచ బాగం వెంకట అప్పారావు,పంచాయతీ కార్యదర్శి బానోతు నరేష్, ఎఎన్ఎం చందన, వార్డు సభ్యులు లక్ష్మీ, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఎలాంటి అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గం



వైరా,డిశెంబర్12,ప్రభాతవార్త:

నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్ధిగా గెలిచి అధికార పార్టీలోకి వెళ్లి నాలుగు సంవత్సరాలు గడిచినా ఈ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోకపోవడం ప్రజల దురదృష్టమని వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ నాయక్ అన్నారు. వైరాలో బిజెపి కార్యాలయంలో టౌన్ కార్యవర్గ సమావేశంలో టౌన్ అధ్యక్షులు ఏలే భద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అలాంటి వారిని గెలిపించి ఈసారి అలాంటి తప్పు చేయకూడదని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి మనబోలు వెంకటకృష్ణ, పాపగంటి నరేష్, పమ్మి ప్రేమ్‌కుమార్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బేతుపల్లి చెరువు పంట కాలువను పరిశీలించిన నీటిపారుదలశాఖ బృందం

*సత్తుపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలంలోని అతి పెద్ద మధ్య ధార నీటిపారుదల చెరువుగా కొనసాగుతున్న బేతుపల్లి చెరువు పంట కాలువలను హైదరాబాదు నీటి పారుదలశాఖ సలహాదారుడు సలహాదారుడు రిటైర్డు ఇంజనీరింగ్ చీఫ్ విజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో నీటిపారుదలశాఖ ఇంజనీరింగ్ బృంధం పంట కాలువలను సోమవారం పరిశీలించారు. మండలంలోని మధ్యదరా ప్రాజెక్టుగా కొనసాగుతున్న బేతుపల్లి చెరువు కాలువలో వర్షాకాలం సమయంలో కాలువలకు గండ్లు పడి చివరి భూములకు నీరు అందడం లేదని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఎమ్మెల్యే సండ్ర తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే సండ్ర సూచనల మేరకు నీటిపారుదల శాఖ



సలహాదారుడు విజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో నీటి పారుదలశాఖ సీఈ శంకర్ నాయక్, ఎస్ఇ ఆనంద్ కుమార్, ఇఇ శ్రీనివాసరెడ్డి, డీఇ మరియన్న , జేఈ వెంకటేశ్వరరావు బృంధం,బేతుపల్లి, నారాయణపురం, తాళ్లమడ, కిష్టాపురం గ్రామాలలోని పంట కాలువలను ఈ ఈ బృధం పరిలించింది. ఈ మధ్యదరా ప్రాజెక్టు ద్వారా కరువు ప్రాంతంగా కొనసాగుతున్న వేంసూరు మండలంలోని 54 చెరువులకు ఈ బేతుపల్లి చెరువు నుంచి నీరు నింపి ఆ ప్రాంత వాసుల పంట పొలాలకు సాగు నీరు అందిస్తుంది. ఈ ప్రాజెక్టు కింద 5 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు పండుతున్న దృష్ట్యా కాలువలను బేతుపల్లి చెరువు యొక్క కాలువను ఆధనీకరించి చివరి భూములకు సమృద్ధిగా నీరందించాలని కాలువలకు గండ్లు, పూడికలు కారణంగా కూడా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే సండ్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సూచనల ప్రకారం పై ఇంజనీర్ల బృంధం కాలువలను పరిశీలించి ప్రభుత్వానికి నివేధిక అందించనన్నామని బృంధం ప్రతినిధి ప్రభాతవార్తకు తెలిపారు.




### ఎఎన్ఎంలకు చీరలు అందజేత



*కల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

రెండో విడత కరోనా విపత్కర పరిస్థితుల్లో నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేసిన సేవా కార్యక్రమాలు మరువలేనివని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా నిరుపేద వృద్దులు, రోజువారీ కూలీలకు పంచేందుకు అవసరమైన రగ్గులను సోమవారం నవచైతన్య సంస్థ బాధ్యులకు ఎమ్మెల్యే సండ్ర అందజేశారు. గ్రామంలో సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీ ఎఎన్ఎంలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకారం అందించిన నారాయణపురం గ్రామ దాతలను ఎమ్మెల్యే సండ్ర అభినందించారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాను

## పంచాయతీ రాజ్ రూ. 120 కోట్లు, అర్ అండ్ బి రూ.180 కోట్లు మంజూరు
## నాలుగేళ్లకాలంలో చేసిన అభివృద్ధి పనులను వివరించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి,డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో తాను శక్తి వంచన లేకుండా ప్రజల యొక్క ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గం అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తున్నారని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని అహంభావం లేకుండా సామన్య కార్యకర్తగా మీ మధ్యనే ఉంటూ మూడు దఫాలుగా గెలిచి నాలుగేళ్ల పూర్తయి ఐదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా తాను చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వివరించారు. రామానగరం, గంగారం, రామ గోవిందాపురం, తాళ్లమడ గ్రామాలలో కళ్యాణ లక్ష్మి, షాదీముభాకర్, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సండ్ర ఇంటినంటికీ తిరిగి పంపిణీ చేసిన అనంతరం నారాయణపురం గ్రామంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడు దఫాలుగా గెలిపించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఐదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న తురుణంలో ఎమ్మెల్యే సండ్ర పై విధంగా అన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ఎమ్మెల్యేని అనే అహం లేకుండా కార్యకర్తగానే మీ మధ్యలో ఉంటూ మీకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ



అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని, సీఎం కేసీఆర్ సహాయ, సహకారాలంతో పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ. 120 కోట్లతో మరియ ఆర్ అండ్ బి శాఖ నుంచి రూ. 180 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ప్రతి గ్రామ పంచాయతీలో మౌలిక సదుపాయాల ఒకోసం వెచ్చించినట్లు తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా గ్రామ పంచాయతీలలో వైకుంట దామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేధికలు,డంపింగ్ యార్డులు, గ్రామాలలో సీసీ రోడ్లు, అవసరమైన ప్రాంతాలలో బీటి రోడ్లు, తడి పొడి చెత్తకు డెస్ట్‌బిన్‌ల పంపిణీ, ప్రతి పంచాయతీకి ట్రాక్టర్లు మంజూరు చేయడం వంటి తదితర పనులు చేసినట్లు తెలిపారు. నియోజవర్గంలోని వచ్చే సంక్రాంతి నాటికి నియోజకవర్గంలో 80 శాతం సీసీ రోడ్లు పూర్తి చేస్తామని మరో 70 కోట్లు ప్రభుత్వం అందించడానికి సిద్దంగా ఉందన్నారు. ప్రజల కోసం పని చేసే ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు అధరించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. గతంలో జరిగిన ఎన్నికలకు, రేపు జరగబోయే ఎన్నికలు చాలా భిన్నంగా ఉంటాయని ఇప్పటి నుంచే కల్లబొల్లి కబుర్లు చెబుతూ ఎంతో మంది పగటి వేశగాళ్ల మాదిరిగాఎంతో మంది మీ ముందుకు వస్తున్నారని, మాటలు చెప్పేది ఎవరు, పని చేసేది ఎవరో అనేది ప్రజలు గమనించి గతంలో ప్రభుత్వాలు మీ మీ గ్రామాలలో ఏ ఏ పనులు చేశాయి, నేడు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని బేరీ చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వీరయ్య వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ హైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మన్ హరికృష్ణారెడ్డి, జెడ్పిటీసీ రామారావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి,, ఎంపిటీసీల సంఘం అధ్యక్షులు తుమ్మూరు కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్‌లు మంద పాటివెంకటరెడ్డి,చల్ల గుండ్ల కృ ష్ణ య్య, సర్పంచ్‌లు దేశిరెడ్డి రంగారెడ్డి, పాకా ల పాటి శ్రీనివాసరావు, వేల్పుల కళావతి, దుగ్గిరాల వాణి రవి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అభిమానులు, పాల్గొన్నారు.

### కలెక్టర్ ఆదేశాలతో విధుల్లో చేరిన ఎంపిడిఓ

*కల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



గత రెండు నెలల క్రితం ఎంపిడిఓ వ్యక్తిగత సెలవులపై వెళ్లారు. సెలవులు అయిపోయినా కూడా విధుల్లో చేరకపోవడంతో కల్లూరు పర్యటనకు వచ్చిన కలెక్టర్‌కు పర్యటనలో ఎంపిడిఓ కనబడకపోవడం వలన వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు అధికారులకు ఇవ్వడంతో సోమవారం ఎంపిడిఓ రవికుమార్ విధుల్లో చేరారు. అనంతరం ఎంపిడిఓ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి, కొర్లగూడెంలో నర్సరీను పరిశీలించారు.వెంట కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.

### డివిజనల్ పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖి

*కల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో సోమవారం కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పంచాయితీ రికార్డులు, పారిశుద్ద్యం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, పల్లె ప్రగతి వనం, నర్సరీ, ఇంటి పన్నుల వసూళ్ళు తదితర కార్యక్రమాలను ప్రభుత్వ పథకాలను సమీక్షించారు. ఆయన వెంట సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, కార్యదర్శి నాగ శేషారెడ్డి, పాలకవర్గం, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

### పాల ఉత్పత్తిదారులకు యూనియన్ నగదు పంపిణి



*పెనుబల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లంకసాగర్ సెంటర్ నందు లక్ష్మీపురం కృష్ణా మిల్క్ యూనియన్ పాల కేంద్రంనకు పాలు పోస్తున్న 56 మంది పాల ఉత్పత్తిదారులకు యూనియన్ తరఫున రూ. 68,500/-లు నూటికి రూ. 15/-ల చొప్పున సంఘ అధ్యక్షులు, సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ సమక్షంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్పత్తిదారులు తేళ్ళ ఆనందరావు, మేరుగు వెంకన్న, భూక్య అర్జున, రఘుపతిరెడ్డి, నరసింహారావు, కుమారి, నాగజ్యోతి, నాగరత్నం, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



*పెనుబల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

వీ.యం. బంజర్ సర్పంచ్ భూక్య పంతులి కుటుంబాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం పరామర్శించారు. సర్పంచ్ భర్త భూక్య చందూ నాయక్ ఇటీవల షిరిడి యాత్రకు వెళ్ళి మృతిచెందడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే సండ్ర సర్పంచ్‌తో పాటు ఆమె కుటుంబీకులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరగటం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట సర్పంచ్ కుమారుడు, మండల టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, కల్లూరు సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, నీలాద్రీశ్వర ఆలయ డైరెక్టర్ వంగా చిన్నపండులతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 14న జరిగే ఎంఆర్ఓ ఆపీసు ముట్టడిని జయప్రదం చేయండి



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 12*

మండల కేంద్రంలోని తమ్మారపు వెంకటేశ్వర్లు ఇంటి వద్ద తల్లాడ మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయని డబుల్ బెడ్ రూం ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు పేదవాడికి ఇచ్చిన పరిస్థితి లేదని ఇకనైనా స్థలం ఉండి ఇల్లు లేనివారికి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేసారు. స్థలం కూడా లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలని స్థానికంగా రేషన్‌కార్డులను కొత్తవి ఇవ్వాలని అర్హులైనవారికి పించన్లు ఇవ్వకపోవడాన్ని నిరసించి పోడు పట్టాలివ్వాలని, గ్యాస్ విద్యుత్ పెట్రోల్ ధరలు తగి ంచాలని వీటిపై 14న ఎంఆర్ఓ కార్యాలయ ముట్టడి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమర వెంకటేశ్వర్లు, నాగమణి, సరస్వతి పాల్గొన్నారు.

# ఇపిఎస్ పెన్షనర్లకు కనీసం పెన్షన్ రూ.9వేలు చెల్లించాలి



*నేలకొండపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

ఇపిఎస్ పెన్షనర్లకు కనీసం పెన్షన్ రూ.9వేలు, కరువుభత్యంతో కల్పి చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టిపిపిఆర్పిఎ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చా రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్హల్ నందు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ 5వ మహసభ సంఘం అధ్యక్షుడు ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి మచ్చా రంగయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, జీవన ప్రమాణాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని ఇపిఎస్ పెన్షనర్ల పరిస్థితి మెరుగుపర్చాలని ఆయన చెప్పారు. అలాగే, ఉచిత వైద్యం అందించాలని, ఆసరా పెన్షన్, తెల్లరేషన్కార్డులు ఇవ్వాలని ఆయన చెప్పారు. టిపిపిఆర్పిఎ సంఘం ఆధ్వర్యంలో నాలుగు రకాల పెన్షనర్లు అయిన కేంద్ర, రాష్ట్ర కోల్, ఇపిఎస్ పెన్షనర్ల సమస్యల పై పని చేస్తుందని, రాభోయే కాలంలో ఆయా రంగాల పెన్షనర్ల సమస్యల పై ఆంధోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ పోరాటాల లో అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అంతేకాక, 2023లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా చేపట్టనున్న రిలే నిరాహరధీక్షలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మహసభలో సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.భాస్కరరెడ్డి ఆర్ధిక నివేదికను సంఘం నాయకులు దాసరి స్వామినాధం ప్రవేశపెట్టగా హజరైన ప్రతినిధులు చర్చలలో పాల్గొని ఆమోదించారు. ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే జిల్లా మహసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహసభలో టిపిపిఆర్పిఎ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపీచంద్, కళ్యాణం నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు వల్లంచెట్ల భాస్కరరావు, సంఘం నాయకులు మానుకొండ దుర్గారావు, బండి రామ్మూర్తి, కొనకండ్ల వెంకటేశ్వర్లు, మంకెన పల్లి నర్సింహరావు, పి.భాస కరరావు, ఎస్కే.బాషా, కోదండరామారావు పాల్గొన్నారు. అనంతరం టిపిపిఆర్పిఎ పాలేరు డివిజన్ కమిటీ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ అధ్యక్షుడుగా ఏటుకూరి రామారావు, ఉపాధ్య క్షులుగా మానుకొండ దుర్గా రావు, ఎన్.జనార్ధన్రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.భాస్కరరెడ్డి, కార్యదర్శులుగా పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కే.రామారావు, కే.వెంకటేశ్వర్లు, బి.రామ్మూర్తి, కోశాధికారిగా దాసరి స్వామినాధంతో పాటు మరి కొందరిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రం కోసం ఎమ్మెల్యే కందాళ కృషి



*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*

సుబ్లేడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేంచుకు శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి సోమవారం పేర్కొన్నారు. మండల సాధన సమితి కన్వీనర్ పోలేపొంగు సంజీవయ్య ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం కూసుమంచిలో ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా చేయాలని గతంలో సీఎం కేసీఆర్కి లేఖను సైతం అందించానని తెలిపారు. ప్రస్తుతం ఈ అంశం సీఎం కేసీఆర్ పరిశీలనలో ఉందని త్వరలోనే శుభవార్తను వింటారిన మండల సాధన సమితి సభ్యులకు ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల పక్షాన సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే కందాళకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వశపంగు వీరన్న, భూక్యా వీరన్న, గంధసిరి సత్యం, కామల్ల వీరయ్య, పోలేపొంగు బాలరాజు, కంచం వీరన్న, మెట్టు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నారాయణ, కన్నయ్య, సుధాకర్, మల్లయ్య, వెంకన్న, ఎలమంద, కూరపాటి విజయకుమారి పాల్గొన్నారు.

# స్పీడ్ గన్ నిబంధనలకు తూట్లు

**- బస్సు యజమానుల నుండి ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు**

**- విద్యార్థుల భద్రతపై ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు**

*మరిపెడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

సమాజంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశ్యంతో ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్పీడ్ గన్ నిబంధనలను జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ బస్సులకు నీరు గారిపోతుంది. యాభై కిలోమీటర్ల వేగాన్ని నియంత్రించే స్పీడ్ గన్ ఏర్పాటు చేసుకుంటేనే ఏ వాహనానికైనా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలనే ప్రభుత్వాదేశాన్ని స్కూల్ బస్సు యజమానులు గాలికి వదిలేశారు. రవాణా శాఖాధికారులు మీనమే శాలు లెక్కిస్తున్నట్లు బహిర్గతంగానే ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా స్కూలు బస్సులకు ఈ స్పీడ్ గన్లను ఏర్పాటుచేసే దిశపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర రవాణా శాఖ నుండి ఆదేశాలు ఉన్నప్పటికీ కింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. పాఠశాలలు పున:ప్రారంభమై సుమారు 6 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఈ నిబంధనలను అమలు చేయకపోవడంపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 190 ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఉన్నాయి. పాఠశాలల పున:ప్రారంభానికి ముందే బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించినప్పటికీ అవి కేవలం నామమాత్రంగానే జరిగాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం 20 నుండి 30 శాతం బస్సులను కేవలం




నామమాత్రపు పరీక్షలు నిర్వహించి మమ అనిపిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. వాస్తవానికి స్పీడ్ గన్ ఏర్పాటుచేసుకుంటేనే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన ప్రభుత్వం నుండి కఠినంగా ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపర్చాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా వివిధ జబ్బుల బారిన పడుతున్న ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఏరియా పిహెచ్సి, సబ్ సెంటర్లలో సౌకర్యాలు ఏర్పాటుచేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు.న సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, ప్రజల అనారోగ్యాలతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రి దోపిడిని అరికట్టంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమె ందన్నారు. అదేవిధంగా వైద్య రంగానికి సరిపడా నిధులను కేటాయించి వైద్యులు వైద్యపరికరాలను అవసరానికనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఇరుగు అనిల్, జిల్లా నాయకులు బంగారు శ్రీనివాస్, కార్తీక్, ప్రవీణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

ఈ నెల 13వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు హైదరాబాదద్ లోని ఓయు ఠాగూర్ ఆడిటోరియం నందు జరుగనున్న ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహసభలను జయద్రం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి పి.సుధాకర్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నందు ఎస్ఎఫ్ఐ మహసభల వాల్పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేలకొండపల్లి మండల కన్వీనర్ ముక్తవరపు రత్నకిశోర్, నాయకులు నవీన్, ప్రవీణ్, వెంకటేష్, సంతోష్, సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మోటార్ సైకిళ్ల ర్యాలీ



*సత్తుపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలంలో నారాయణపురం, రామానగరం, గంగారం, రామగోవిందాపురం, పాలకగూడెం, బేతుపల్లి, తాళ్లమడ గ్రామాలలో ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభాకర్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా గ్రామాలలో పర్యటించి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పై గ్రామాలలో మోటార్ సైకిళ్ల ర్యాలీపై విస్తృతంగా పర్యటించి పై గ్రామాలలోని ఎమ్మెల్యే సండ్ర సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు ప్రజలు పెద్ద ఎత్తున పూలమాలలతో ఎదురేగి ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల సర్పంచ్లు మందపాటి శ్రీనివాసరెడ్డి, వేల్పుల కళావతి,శ్రీనివాసరావు, దుగ్గిరాల వాణి రవి, దేశిరెడ్డి రంగారెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్లు మందపాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, చిలుకుర్తి కృష్ణమూర్తి, ఎంపిటీసీ తుమ్మూరు కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్రకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సండ్ర వెంట తహసీల్దార్ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమా మహేశ్వరరావు,ఎంపిపీ దొడ్డా హైమావతి శంకర్రావు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి సత్యవతి



*కురవి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

మాజీ ఎమ్మెల్సీ వెంకట్ రెడ్డి సతీమణి వెడవల్లి వెంకటమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. సోమవారం సీరోలు మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి స్వగృహం నందు వెంకటమ్మ చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కంటతడి పెట్టుకున్నారు. ఆమె వెంట జిల్లా నాయకులు గుగులోతు శ్రీరాం నాయక్, జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బోడ శ్రీను, సుందర్ నాయక్, వెంకట్రా మనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసమే డబుల్ బెడ్ రూం ఇండ్లు

## రూపాయి ఖర్చు లేకుండా సకల సౌకర్యాలు

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** పేద ప్రజల కోసం రూపాయి ఖర్చు లేకుండా సకల సౌకర్యాలతో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పేర్కొన్నారు. ఖమ్మం నగరం 8వ డివిజన్‌లోని వైఎస్ఆర్ నగర్ కాలనీ నందు గల 234మంది డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు, రఘునాథపాలెం మండలం జింకలతండా బాధితులకు ఇండ్ల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలోనే పేద ప్రజల కోసం ఖమ్మం నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ఆదర్శవంతమైన కాలనీగా వైఎస్ఆర్ నగర్‌ను తీర్చిదిద్దినట్లు ఆయన అన్నారు. ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన వారందరికి ఇళ్ళు వస్తాయని మంత్రి అన్నారు. పేదల ఆత్మగౌరవం పెంచేలా టేకులపల్లిలో 1250 ఇల్లు ఒక దగ్గర నిర్మించి ఇవ్వగలుగుతున్నామని, దీనితో పాటు ఇంటి నెంబర్, ఇంటి పన్నుతో ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇతరుల పేరుపై మార్పిడికి ఏలాంటి ఆస్కారం లేకుండా నాన్ ట్రాన్స్‌రబుల్ పట్టాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఒక్క ఖమ్మం టౌన్‌లోనే పెద్దఎత్తున మొత్తం 2వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోనే మొత్తం 30వలే మందికి ఆసరా పెన్షన్‌లు ఇస్తున్నామని ఆయన అన్నారు. ఖాళీ స్దలాలు ఉన్నవారికి ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3లక్షలు త్వరలో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో 8వేల మంది ఆడపిల్లల పెళ్ళిళ్ళకు లక్ష చొప్పున రూ. 80కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 15కోట్లు లబ్ధిదారులకు అందజేసినట్లు, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు ఇంకా అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... లబ్ధిదారులకు పట్టాలు పంపినీ చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూం సముదాయం నుండి వివి పాలెం వరకు 4వరుసల రహదారి నిర్మాణం జరిగినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే గ్రేటర్ హైదరాబాద్ తర్వాత ఖమ్మం నగరంలోనే 2వేల ఇండ్లు నిర్మించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసి చైర్ పర్సన్ లక్ష్మీప్రసన్న, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ శైలజ, స్దానిక కార్పొరేటర్ ఎల్ సైదులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులుపాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు చేస్తున్నాం

## -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్



**భద్రాచలం(ఐటీడీఏ) ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి గిరిజనులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అధికారిక పనులపై వెళ్లినందున గిరిజన దర్బార్‌లో అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన గిరిజన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా విడుదల అయ్యే సంక్షేమ పథకాలు త్వరితగతిన అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గురుకుల పాఠశాలలోని సీట్ల మార్పిడి కొరకు, సబ్సిడీ ద్వారా అందుతున్న ట్రైకర్ ఋణాల కొరకు, వ్యవసాయానికి సంబంధించిన కరెంటు మోటార్లు, బోరు బావుల గురించి, స్వయం ఉపాధి పథకం ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థికపరమైన ఋణాల కొరకు, చేపల చెరువులకు సంబంధించిన సొసైటీల ఏర్పాటు కొరకు, కిరణా షాపులు, జనరల్ స్టోర్లు, గేదెలు కొనుగోలు చేయడానికి దానికి సంబంధించిన ఋణాల కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు సంబంధించి వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, పంట భూములలో కరెంటు మోటార్‌కి సంబంధించిన కరెంట్ మీటర్ల కొరకు, మారుమూల గ్రామాలలోని గిరిజనులు ఇండ్ల స్థలాల కొరకు, భూమి ఇప్పించుట కొరకు సంబంధిత అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారని, వాటిని ప్రత్యేకమైన రిజిస్టర్లలో నమోదు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా వారి యొక్క సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉద్యోగాల కొరకు ఎవరు గిరిజన దర్బార్‌లో దరఖాస్తులు సమర్పించుకూడదని, ప్రభుత్వం ద్వారా ఉద్యోగ ప్రకటన వెలువడిన వెంటనే సంబంధిత శాఖల ద్వారా అర్హులైన నిరుద్యోగులకు వారి యొక్క అర్హతను బట్టి ఉద్యోగాలను భర్తీ చేస్తారని కానీ గిరిజన దర్బార్‌లో మాత్రం ఎవరు ఉద్యోగాల కొరకు దరఖాస్తులను సమర్పించకూడదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ,డిఎస్ఓ ప్రభాకర్‌రావు, గురుకులం ఏవో నరేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఏవో ప్రమీల భాయ్, వైద్యం, ఇంజనీరింగ్, ఎస్‌డిసి, విద్యుత్ విభాగల నుండి దుర్గయ్య, వెంకటేశ్వర్లు, నాగభూషణం, చలపతి, తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ రేగాను కలిసిన భద్రాచలం దేవస్థానం ఈవో శివాజీ



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12:** ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును సోమవారం భద్రాచలం దేవస్థానం ఈవో బి.శివాజీ కలిసి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించే శ్రీవైకుంఠ ఏకాదశి అద్యాయనోత్సవముల కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ నెల 23 తేదీన శ్రీవైకుంఠ ఏకాదశి అద్యాయనోత్సవములు ప్రారంభం అవుతాయని, జనవరి 1న తెప్పోత్సవం, 2న ఉత్తరద్వారా దర్శనం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆహ్వానం పత్రాన్ని ప్రభుత్వ విప్ రేగాకు అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.


